RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా నిజన్ 18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:38 SUNDAY , JUNE 7,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :38 ఆదివారం, జూన్ 7, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

### ఫోన్ ట్యాపింగ్ నిందితులకు శిక్ష పడాల్సిందే:

## ఎంపీ చామల కిరణ్ కుమార్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కిరణ్ స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డ్ చేశారు. గతంలో చామల ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ గుర్తించింది. గత అసెంబ్లీ - మిగతా2లో

# నిరుద్యోగులకు శుభవార్త..

## టీజీపీఎస్సీ నుంచి మరో ఉద్యోగ ప్రకటన

- విద్యాశాఖలో డీవైఈవో, గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టుల భర్తీ
- మొత్తం 24 ఉన్నత స్థాయి పోస్టులకు టీజీపీఎస్సీ నోటిఫికేషన్
- జూన్ 12 నుంచి జులై 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ





తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వరుసగా శుభవార్తలు అందిస్తోంది. కమిషన్ పునర్వ్యవస్థీకరణ తర్వాత నియామక ప్రక్రియలో స్పష్టమైన వేగం కనబరుస్తూ, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే రెండో కీలక ఉద్యోగ ప్రకటనను జారీ చేసింది. రాష్ట్ర విద్యాశాఖలో పరిపాలన, పర్యవేక్షణను బలోపేతం చేసే లక్ష్యంతో డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ (డీవైఈవో), గెజిటెడ్ హెడ్ మాస్టర్ గ్రేడ్-1 పోస్టుల భర్తీకి అధికారికంగా నోటిఫికేషన్ - మిగతా2లో

## భారత్ పై ఆంక్షల బెదిరింపులు మొదటికే మోసం తెస్తాయి: పుతిన్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గట్టి మద్దతు తెలిపారు. ఆంక్షల ద్వారా భారత్ పై ఒత్తిడి తెచ్చే ఏ ప్రయత్నమైనా తిరగబెడుతుందని ఆయన అన్నారు. సార్వభౌమ దేశాలు తమ రక్షణ, ఆర్థిక భాగస్వాములను ఎంచుకునే స్వేచ్ఛను కలిగి ఉండాలని - మిగతా2లో



## ఇరాన్ డ్రోన్ల కూల్చివేత..

### రాడార్ సైట్ల పై బాంబుల వర్షం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మళ్లీ ముసురుతున్నాయి. హోర్ముజ్ జలసంధి లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన నాలుగు డ్రోన్లను అమెరికా సైన్యం కూల్చివేసింది. దీనికి ప్రతీకారంగా, ఇరాన్ తీరప్రాంతంలోని నిఘా రాడార్ కేంద్రాల పై అమెరికా వైమానిక దాడులకు దిగింది. ఈ పరిణామం ఇరు - మిగతా2లో



### తెలంగాణలో భారీ వర్షాల హెచ్చరిక..

## సీఎస్ కీలక ఆదేశాలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో వర్షాల హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శనివారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాల పై దిశానిర్దేశం చేశారు. - మిగతా2లో

### ఆ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు..

## మంత్రి సీతక్క వార్నింగ్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సర్ అధికారులతో మంత్రి సీతక్క శనివారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మహిళా భవనాల నిర్మాణ పురోగతిని రోజూ పరిశీలిస్తామని తెలిపారు. - మిగతా2లో

### 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్

## విధించిన ఉప్పల్ కోర్టు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

సైబరాబాద్ పరిధిలోని గండిపేటలో వెలుగుచూసిన రూ.1,500 కోట్ల రూపాయల భూకుంభకోణం కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడికి న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. తమిళనాడులో అరెస్టయిన ఆయనను పోలీసులు - మిగతా2లో

## సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైనట్లు కేటీఆర్ ఆరోపణ

తెలంగాణ పత్రిక ప్రతినిధి

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో సుమారు రూ. 1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు (కేటీఆర్) సంచలన ఆరోపణలు చేశారు. ఈ భారీ కుంభకోణం పై సిట్టింగ్ జడ్జితో - మిగతా2లో



### కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు:

## పవన్ కల్యాణ్ పై కవిత ఫైర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాజకీయాల్లో భూకబ్జాల వ్యవహారం ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్సెస్ కవితగా మారి సరికొత్త వివాదానికి తెరలేపింది. హైదరాబాద్‌లోని 'కోటిచెరువు' శిఖం భూమిని పవన్ కల్యాణ్ కబ్జా చేశారంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు - మిగతా2లో



తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్



## భారత్ పై ఆంక్షల బెదిరింపులు మొదటి కే మోసం తెస్తాయి: పుతిన్

-మొదటిపేజీ తరువాయి

శుక్రవారం పుతిన్.. సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక వేదికలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాతో సంబంధాలపై బాహ్య ఒత్తిడి ఉన్నప్పటికీ, భారత్ తన జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగానే స్థిరంగా వ్యవహరించిందని, భవిష్యత్తులో కూడా అలాగే కొనసాగిస్తుందని పుతిన్ అన్నారు. 'భారత్ ఎల్లప్పుడూ ఒక సార్వభౌమ దేశంగానే వ్యవహరిస్తుంది. ప్రధాని మోదీ నాయకత్వంలో, ఆంక్షల రూపంలో వచ్చే ఎలాంటి బెదిరింపులైనా తక్షణమే తిరగబెడతాయి' అని పుతిన్ పేర్కొన్నారు. భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని నొక్కిచెబుతూ, పుతిన్ 'భారతదేశం ఒక సార్వభౌమ దేశం, తమకు అత్యంత ఆధునికమైనవిగా, అత్యంత అనువైనవిగా భావించే ఉత్పత్తులను ఎంచుకోవడానికి దానికి స్వేచ్ఛ ఉంది. ఎవరు ఎలాంటి ఆంక్షలు విధించినా సరే, భారతదేశం ఎల్లప్పుడూ ఈ విధంగానే వ్యవహరిస్తుంది' అని స్పష్టం చేశారు. Su-57 లేదా S-500 వంటి ఫైటర్ జెట్లను భారత్ కొనుగోలు చేస్తే, అమెరికా నుంచి ఆంక్షల ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉందన్న విషయంపై పుతిన్ పై విధంగా స్పందించారు. అంతేకాదు.. భారత్‌కు అది అందజేయవద్దని కూడా మమ్మల్ని ఎవరూ ఆదేశించలేరని పుతిన్ తేల్చి చెప్పారు. న్యూఢిల్లీతో కుదిరిన ఒప్పందాలకు రష్యా కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు. మా భాగస్వాములకు, ముఖ్యంగా భారత్ వంటి దేశాలకు ఇచ్చిన హామీలకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామన్నారు. Su-57 చాలా మంచి యుద్ధ విమానమని బహుశా ప్రపంచంలో ఇదే అత్యాధునికమైనదని అని ఆయన తెలిపారు.

## ఆ పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు.. మంత్రి సీతక్క వార్నింగ్

-మొదటిపేజీ తరువాయి

మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. 8వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఇవి మహిళల ఆత్మగౌరవ భవనాలని మంత్రి సీతక్క అభివర్ణించారు. ఈ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఎంపీడీవోలు ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత, పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పనుల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి పనుల్లో లక్ష్యాల సాధించాలని అధికారులకు.. మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

## 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన ఉప్పల్ కోర్టు

-మొదటిపేజీ తరువాయి

శనివారం హైదరాబాద్‌లోని ఉప్పల్ కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో, పోలీసులు ఆయనను చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ కేసు వెలుగుచూసినప్పటి నుంచి పరారీలో ఉన్న బ్రహ్మానాయుడిని సైబరాబాద్ పోలీసులు శుక్రవారం తమిళనాడులోని కాంచీపురంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ట్రాన్సిట్ వారెంట్‌పై హైదరాబాద్‌కు తరలించి, నార్సింగి పోలీస్ స్టేషన్‌లో విచారణ చేపట్టారు. ఈ క్రమంలో ఆయన అనుచరులు, వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్‌కు చేరుకోవడంతో అక్కడ కొంత సమయం పాటు ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత నడుమ బ్రహ్మానాయుడిని కోర్టుకు తరలించారు. రంగారెడ్డి జిల్లా గండిపేటలోని సర్వే నంబర్ 18లో గల సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు బ్రహ్మానాయుడు మరికొందరితో కలిసి కుట్ర పన్నారని గండిపేట తహసీల్దార్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి మే 23న నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులు నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు (జీవోలు), రెవెన్యూ రికార్డులను సృష్టించి,ఆ భూమిని ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించారని పోలీసులు దర్యాప్తులో వెల్లడైంది. ఈ భూమి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.1,500 కోట్ల వరకు ఉంటుందని అంచనా.ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా వినుకొండ మాజీ ఎమ్మెల్యే అయిన బ్రహ్మానాయుడు, ఈ కేసులో అరెస్టు కాకుండా ఉండేందుకు ముందస్తు బెయిల్ కోసం గతంలో హైకోర్టును ఆశ్రయించారు. ఈ కుంభకోణానికి సంబంధించి పోలీసులు ఇప్పటివరకు మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

## సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైనట్లు కేటీఆర్ ఆరోపణ

-మొదటిపేజీ తరువాయి

న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి కేటీఆర్ ఒక లేఖ రాశారు. సింగరేణిలోని పలు స్టాక్‌యార్డులలో బొగ్గు నిల్వల నిర్వహణలో తీవ్ర అవకతవకలు జరిగాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. రికార్డుల ప్రకారం బొగ్గుపై సెస్, ఆదాయపు పన్ను చెల్లించినప్పటికీ, క్షేత్రస్థాయి తనిఖీల్లో నిల్వల మధ్య భారీ వ్యత్యాసం కనిపించిందని వివరించారు. ఈ వ్యవహారం వెనుక బొగ్గును అక్రమంగా తరలించి బహిరంగ మార్కెట్‌లో విక్రయించిన భారీ కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఈ కుంభకోణం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హస్తం ఉందని, లేదా బాధ్యులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఈ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేంద్రంలోని బీజేపీ మంత్రులకు మధ్య లోపాయికారీ సంబంధాలు ఉన్నాయేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

# నిరుద్యోగులకు శుభవార్త.. టీజీపీఎస్సీ నుంచి మరో ఉద్యోగ ప్రకటన

-మొదటిపేజీ తరువాయి

విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24 గెజిటెడ్ స్థాయి పోస్టులను భర్తీ చేయనున్నట్లు టీజీపీఎస్సీ ప్రకటించింది. చాలాకాలంగా ఖాళీగా ఉన్న ఈ ఉన్నత స్థాయి పోస్టులను భర్తీ చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థల పనితీరును మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నియామకాలు విద్యా వ్యవస్థలో క్షేత్రస్థాయి పర్యవేక్షణను పటిష్ఠం చేయడానికి దోహదపడతాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల అర్హతలకు సంబంధించి కమిషన్ స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. 2026 జులై 1 నాటికి అభ్యర్థుల వయస్సు తప్పనిసరిగా 18 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లుగా నిర్ణయించారు. అయితే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయని కమిషన్ స్పష్టం చేసింది. ఈ సడలింపుల వల్ల సీనియర్ అభ్యర్థులకు సైతం దరఖాస్తు చేసుకునేందుకు మంచి అవకాశం లభించనుంది. అర్హులైన అభ్యర్థులు జూన్ 12వ తేదీ నుంచి ఆన్‌లైన్ విధానంలో తమ దరఖాస్తులను సమర్పించ వచ్చు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీగా జులై 19ని నిర్ణయించారు. చివరి నిమిషంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అభ్యర్థులు గడువు తేదీలోగా ముందే దరఖాస్తు చేసుకోవడం మంచిదని కమిషన్ సూచించింది. ఈ పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాలు, విద్యా అర్హతలు, పరీక్షా విధానం, సిలబస్, జిల్లాల వారీగా ఖాళీల కేటాయింపు, దరఖాస్తు రుసుము వంటి సమగ్ర సమాచారం కోసం అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ tgpsc.gov.in ను సంప్రదించాలని కమిషన్ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికి వెబ్‌సైట్‌లో పూర్తిస్థాయి నోటిఫికేషన్ పీడీఎఫ్‌ను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితులకు శిక్ష పడాల్సిందే: ఎంపీ చామల కిరణ్ కుమార్

-మొదటిపేజీ తరువాయి

వారి ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సిట్ విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. సిట్ ఈరోజు తనను బాధితుడిగా విచారణకు పిలిచిందని అన్నారు. తాను మీడియా కమిటీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఫోన్ ట్యాప్ అయ్యిందని సిట్ అధికారులు చెప్పారని ఎంపీ తెలిపారు. ఆనాడు బీఆర్ఎస్ సొంత పార్టీ మంత్రుల ఫోన్‌లు కూడా ట్యాప్ చేసినట్లు తెలిపారు. 'జులై 30న నా ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ గుర్తించింది. జులై 30 నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు నా ఫోన్ ట్యాప్ అయింది' అని ఎంపీ వెల్లడించారు. నిజాం పాలనలో నిజాం రాజు.. రజాకార్ల పై కూడా ఇంతలా నిఘా పెట్టి వేధించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తన ఐఫోన్‌కి అలర్ట్ వచ్చిందని.. అయితే అది నార్మల్‌గా వచ్చే అలర్ట్ అని భావించినట్లు చెప్పారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ ముఖ్య నేతలతో మాట్లాడే విషయాలన్నీ తెలుసుకునేవారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వేరే పార్టీకి వెళ్లే వాళ్లని ముందుగానే గుర్తించి బెదిరింపులకి పాల్పడినట్లు ఆరోపించారు. తన ఫోన్ మాత్రమే కాదని... హరీశ్ రావు ఫోన్ కూడా ట్యాప్ చేశారంటూ చామల సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్యాపింగ్ విషయం బీఆర్ఎస్ నేతలకు కూడా తెలుసన్నారు. సొంత పార్టీ నేతల ఫోన్‌లను కూడా కేసీఆర్ ట్యాపింగ్ చేయించారని.. అధికారం కోసం కేసీఆర్ ఏమైనా చేస్తారని దుయ్యబట్టారు. అందులో భాగంగానే ప్రతిపక్ష నేతలు, కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్ చేయించారన్నారు. ఫోన్ ట్యాప్ నిందితులకు శిక్ష పడుతుందని భావిస్తున్నట్లు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ఇరాన్ డ్రోన్ల కూల్చివేత.. రాడార్ సైట్ల పై బాంబుల వర్షం..

-మొదటిపేజీ తరువాయి

దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే అంతర్జాతీయ వాణిజ్య నౌకలకు ఇరాన్ డ్రోన్ల వల్ల తక్షణ ముప్పు పొంచి ఉందని అమెరికా సెంట్రల్ కమాండ్ (జజుచీజూవీ) స్పష్టం చేసింది. ఆత్మరక్షణ చర్యల్లో భాగంగానే జలసంధిలోని ఒక ద్వీపంతో పాటు ఇరాన్ తీరంలోని కీలక రాడార్ సైట్‌లపై తాము దాడులు చేసినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మరోవైపు, ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ లాంటి హోర్ముజ్ జలసంధిపై పట్టు సాధించేందుకు ఇరాన్ ప్రయత్నిస్తుండగా, అందుకు ప్రతిగా అమెరికా ఇరాన్ రేవులపై ఆంక్షలు, దిగ్బంధనాన్ని విధిస్తోంది. ఈ వారంలోనే కువైట్ ప్రధాన విమానాశ్రయంలోని ప్యాసింజర్ టెర్మినల్‌పై ఇరాన్ డ్రోన్లు దాడి చేశాయి. ఈ ఘటనలో ఒకరు మరణించగా, డజన్ల కొద్దీ ప్రయాణికులు గాయపడ్డారు. దీనివల్ల ఎయిర్‌ఫీల్డ్ తాత్కాలికంగా మూతపడింది. ఈ దాడితో తీవ్ర ఆగ్రహానికి గురైన అమెరికా, తాజా ఘర్షణతో ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు పంపింది. రాడార్ సైట్‌లపై దాడులతో పాటు, హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తున్న ఇరాన్ లింక్డ్ చమురు ట్యాంకర్‌ను అమెరికా సైన్యం తమ ఆధీనంలోకి తీసుకుంది. ఆంక్షల పరిధిలో ఉన్న చమురును విక్రయించడం ద్వారా ఇరాన్ లాభపడకుండా అడ్డుకునేందుకు అమెరికా ఈ చర్య చేపట్టింది. అలాగే, ఇరాన్ ఇంధన రంగానికి సహాయం చేస్తున్న పలువురు వ్యక్తులు, సంస్థలు, ట్యాంకర్ల పై అమెరికా కొత్తగా మరికొన్ని ఆర్థిక ఆంక్షలను విధించింది.

### లెబనాన్ సరిహద్దుల్లోనూ రాజుకున్న మంటలు

ఇరాన్-అమెరికా ఘర్షణ కేవలం జలసంధికే పరిమితం కాలేదు. అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, లెబనాన్ ప్రభుత్వాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ తిరస్కరించింది. ఈ క్రమంలో శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ లెబనాన్‌లోని ఎక్కువ భాగాన్ని ఇజ్రాయెల్ ఇప్పటికే తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మరోవైపు, హోర్ముజ్ జలసంధి తెరవాలన్నా, శాశ్వత కాల్పుల విరమణ కుదరాలన్నా లెబనాన్‌లో ఇజ్రాయెల్ దాడులు ఆగాలని ఇరాన్ పట్టుబడుతోంది.

# తెలంగాణలో భారీ వర్షాల హెచ్చరిక.. సీఎస్ కీలక ఆదేశాలు

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వర్షాల పరిస్థితులు, వరి కొనుగోళ్లు, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో వర్షాల ప్రభావంపై ప్రత్యేకంగా చర్చించిన సీఎస్, అన్ని జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

### రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి..

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించేలా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న వరి కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు.

### సమన్వయంతో పనిచేయాలి..

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని జిల్లా యంత్రాంగానికి సీఎస్ సూచించారు. వర్షాల పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్షాల హెచ్చరికలు, వరి కొనుగోళ్లు, సీఎం పర్యటనల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. రైతులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### సీఎం జిల్లాల పర్యటనల ఏర్పాట్ల పై చర్చ..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపైనా సీఎస్ అధికారులతో చర్చించారు. సీఎం పర్యటనలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, ప్రజాసభల నిర్వహణ, రవాణా సౌకర్యాలు, వసతి ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.

# కోటిచెరువు భూమిని వెంటనే వెనక్కివ్వు: పవన్ కల్యాణ్ పై కవిత ఫైర్

-మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్‌లోని పార్టీ ఆఫీస్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. పవన్ గనుక ఆ భూమిని ఆక్రమించలేదని చెబితే, వెంటనే ఆ స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించి, అక్కడి నిర్మాణాలను, మట్టిని తొలగించాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల శాఖ రికార్డుల ప్రకారం ఆ 10 ఎకరాల భూమి పూర్తిగా 'శిఖం' (ప్రభుత్వ) భూమి అని కవిత స్పష్టం చేశారు. కానీ రిజిస్ట్రేషన్ సమయంలో కేవలం 3 ఎకరాలను మాత్రమే శిఖం భూమిగా చూపి, మిగిలిన 7 ఎకరాలను 'మాగాణి' (ప్రైవేట్) భూమిగా మార్చేశారని.. ఇది స్పష్టమైన నిబంధనల ఉల్లంఘనే అని ఆమె ఎండగట్టారు. ఇటీవల పవన్ చేసిన "తెలంగాణ మీ అబ్బ సొత్తా.. మీ జాగీరా?" అనే వ్యాఖ్యలపై కవిత అత్యంత ఘాటుగా స్పందించారు. "అవును, ఇది కచ్చితంగా మా జాగీరే! 1,200 మంది అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ ఇది. ఇది తెలంగాణ ప్రజల సొత్తు, ఎవరి ముత్తాతలదో కాదు" అని కవిత ప్రతిస్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధానిని కూడా నిర్మించలేకపోయిన పవన్.. ఇప్పుడు తెలంగాణలో కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీకి సరైన స్థానిక నాయకులు లేకపోవడం వల్లే పవన్‌ను వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రజా గాయకుడు గద్దర్‌కు తాను కారు కొనిచ్చి సాయం చేశానన్న పవన్ వ్యాఖ్యలను కూడా కవిత తప్పుబట్టారు. నైజాం ఏరియా నుంచి తన సినిమాల ద్వారా కోట్లాది రూపాయల రెవెన్యూ సంపాదిస్తున్న పవన్.. ఇక్కడి జానపద కళాకారులను గానీ, చిన్న నిర్మాణాత్మక శక్తులను గానీ ఎప్పుడైనా ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. పైగా జానపద కళాకారుల ట్యూన్లను వాడుకుంటూ వారికి కనీస గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆమె ఒక ఆసక్తికరమైన పోలికను తెరపైకి తెచ్చారు. "అప్పట్లో (కేసీఆర్, టి. హరీశ్ రావు, రామారావు (కల్వకుంట్ల తారకరామారావు) పాలన అనుకుంటే.. ఇప్పుడు కూడా నడుస్తోంది (కొండారెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి) పాలనే" అంటూ వ్యగ్యంగా కామెంట్ చేశారు. గతంలో దోపిడీకి కిటికీలు తెరిస్తే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా తలుపులే బార్లా తెరిచిందని ఆరోపించారు. ప్రభుత్వ భూములను ఇలాగే అమ్మేసుకుంటూ పోతే రాబోయే తరాలకు ఏమీ మిగలదని, ఈ ల్యాండ్ స్కామ్‌లన్నింటినీ తాము త్వరలోనే బయటపెడతామని కవిత హెచ్చరించారు.

# భద్రత పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**– ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్**

**ఆత్మకూరు, జూన్ 6: (తెలంగాణ పత్రిక):**

భద్రత పట్ల ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని ఈస్ట్ జోన్ డిసిపి అన్నారు. శనివారం ఆత్మకూరు మండలంలోని అక్కంపేట గ్రామంలో ప్రజాపాలన––99 రోజుల కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ముద్దం సాంబయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ సంక్వార్, పరకాల ఏసిపి సతీష్ బాబు, ఆత్మకూరు సీఐ ఆర్. సంతోష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిసిపి అంకిత్ కుమార్ సంక్వార్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల భద్రత, రహదారి భద్రత, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. గ్రామాలు, కాలనీల లో భద్రతా పరిరక్షణ కోసం నిఘా కెమెరాలను





ఏర్పాటు చేసి వాటిని నిరంతరం నిర్వహించడం అవసరమని వివరించారు. అదేవిధంగా అక్కంపేట ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదివిన బసారి మహేష్ 600 మార్కులకు గాను 569 మార్కులు సాధించి బాసర ట్రిబుల్ ఐటీ లో ప్రవేశం పొందినందుకు డిసిపి ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. మహేష్ సాధించిన విజయం గ్రామానికి గర్వకారణమని, ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ విజయ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈఈ,ఎస్సై తిరుపతి, పోలీసు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా మొక్క నాటిన

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 06, తెలంగాణ పత్రిక**

గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు తన జన్మదినాన్ని పురస్కరించుకుని మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు తన వంతు బాధ్యతను చాటుకున్నారు.మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన కార్యక్రమంలో భాగంగా, కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం కాలనీలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఆవరణలో మొక్క నాటారు.ఈ సందర్భంగా జోగినిపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి



ఒక్కరూ తమ జన్మదినాలు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, ప్రధాన కార్యదర్శి కొనుకటి నాగయ్య, గుంటి శంకర్, అనుముల భాస్కర్, మెడుదుల



మల్లేశం, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, చిందం రమేష్, అక్కెనపల్లి కర్ణాకర్, ముద్దం రవి, కమల్ గౌడ్, మల్లారపు చందు, భీమనాథుని రమేష్, బోయిని రాజు, కన్నం సాగర్, నల్లగొండ అనిల్, కట్ట లింగయ్య, ముందు కమలాకర్, తుంటి మధుకర్, పొన్నం తిరుపతి, వినీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంధర్భముగా ర్యాలీ నిర్వహణ

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 6**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టి జిపిసిబి) ప్రాంతీయ కార్యాలయం, కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో శనివారం న పర్యావరణ పరిరక్షణలో భాగముగా సింగరేణి మహిళా జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ విరివగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపుని చ్చారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అవగా




హన కల్పించే ఉద్దేశ్యంతో సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థినీ విధ్యార్థులతో జూనియర్ కళాశాల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీలతో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయ పర్యావరణ సహాయ ఇంజనీర్ అజయ్ కుమార్ సింగరేణి కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట్ విభాగం జనరల్ మేనేజర్ బి. సైదులు సి. హెచ్.



శ్రీనివాస్ (ఎస్ఓఎం), పి. రవి కిరణ్ (అడిషనల్ మేనేజర్), మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శారద, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి, సింగరేణి ఉన్నత పాఠశాల పర్యావరణ సమన్వయకర్త వనిత, ఇతర అధికారులు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య తోనే భవిష్యత్తు







**-నాయకత్వ లక్షణాలు పెంపొందా**

**-జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు**

**పాపన్నపేట, జూన్ 06 :(తెలంగాణ పత్రిక)**

విద్యతోనే ఉన్నత భవిష్యత్తు ఉంటుందని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం పాపన్నపేట లోని ఓ ఫంక్షన్ హాల్ లో పోలీస్ శాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్,మై ఛాయిస్ ఫౌండేషన్, యంగిస్థాన్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో బాలపంచాయతీ (చిల్డ్రన్ పార్లమెంట్ ) కార్యక్రమం నిర్వహించారు. పాపన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్య, బాల్య వివాహాలు, బాల్య కార్మిక వ్యవస్థ నిర్మూలన, పారిశుద్ధ్యం, త్రాగునీరు బాలల రక్షణ అంశాల పై చర్చించారు. విద్యార్థుల్లో ప్రశ్నించే నాయకత్వ లక్షణాలు పెంపొందించాలని అధికారులకు జిల్లా ఎస్పీ, అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డిఎస్పీ ప్రసన్నకుమార్, తహశీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ విష్ణువర్ధన్, సీఐ లు జార్జి, రాజశేఖర్, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఎంఈవో ప్రతాప రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, డీసీపిఓ నాగరాజు, యంగిస్తాన్ ఫౌండేషన్ ప్రతినిధి



వృత్తిక, సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల హక్కుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**-ఎస్ఐఆర్ లో గుర్తించిన అనామలసిస్ లను జూన్ 10లోగా పరిష్కరించాలి..**

**-జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదు..**

**-రాబోయే నాలుగు రోజులు అనామలసిస్**

**-పరిష్కారానికే ప్రాధాన్యత ఇవ్వాలి..**

**-జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్న బీఎల్‌వోలు..**

**-ఎస్ఐఆర్ పై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్..**





**ఖమ్మం జూన్ 6 (తెలంగాణ పత్రిక):**

ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఓటర్ల హక్కుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడనీ, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమనీ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో గుర్తించిన అనామలసిస్ లను జూన్ 10లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులకు ఎస్ఐఆర్ పై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో 2002 ఎస్ఐఆర్ ఓటరు జాబితాలో నమోదైన ఓటర్లు, వారి వారసులు, కుటుంబ సభ్యులను ప్రస్తుత ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియలో గుర్తించిన అనామలసిస్ లను వెంటనే సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్‌వో) జు=చీవ్ 1.0లో అందుబాటులో ఉన్న అనామలసిస్ జాబితాను పరిశీలించి సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. పేర్లు, ఇంటి పేర్లు, జనన తేదీలు లేదా ఇతర వివరాలలో తేడాలు ఉన్నా అనామలసిస్ గా పరిగణిస్తారని తెలిపారు. అనామలసిస్ సవరణకు తప్పనిసరిగా క్షేత్ర స్థాయి విచారణ నిర్వహించి అవసరమైన ఆధారాలు సేకరించాలని, మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ద్వారా రికార్డు చేయాలని ఆదేశించారు. జూన్ 10 తర్వాత జు= జాబితా ఫ్రీజ్ అవుతుందని, ఆ తర్వాత సవరణ ప్రక్రియ మరింత క్లిష్టతరమవు తుందని తెలిపారు. అందువల్ల రాబోయే నాలుగు రోజులు బీఎల్‌వోలు ఇతర పనులను పక్కనపెట్టి అనామలసిస్ పరిష్కారానికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్‌మ్యాప్డ్ ఓటర్ల విషయంలో వారు ప్రస్తుతం గ్రామంలో నివసిస్తున్నారా, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లారా, జీవించి ఉన్నారా లేదా మరణించారా అనే వివరాలను సేకరించాలని తెలిపారు. జనన తేదీలను కూడా ధృవీకరించాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం గుర్తించిన 11 రకాల గుర్తింపు పత్రాలలో ఏదో ఒకటి అన్‌మ్యాప్డ్ ఓటర్లు సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జూలై 1, 1987కు ముందు జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. జూలై 1, 1987 నుంచి డిసెంబర్ 2, 2004 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తల్లిదండ్రుల్లో ఎవరిదైన ఒకరి పత్రాన్ని సమర్పించాలని, డిసెంబర్ 2, 2004 తర్వాత జన్మించిన వారు తమతో పాటు, తల్లిదండ్రులిద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యూమరేషన్ ఫారాలు స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ సక్రమంగా జరిగిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని సూచించారు. అన్‌మ్యాప్డ్ ఓటర్లు గుర్తింపు పత్రాలను, అనామలసిస్ ఉన్న ఓటర్లు సంబంధిత ఆధారాలను సమర్పించాలని పేర్కొన్నారు. సెర్ప్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, మెప్మా సిబ్బందికి జూన్ 11న ఎస్ఐఆర్‌పై శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు. పనితీరు తక్కువగా ఉన్న బీఎల్‌వోలను జూన్ 10లోగా గుర్తించి వారికి ప్రత్యేక సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బీఎల్‌వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్‌వోలు మూడు సార్లు సందర్శిస్తారని, జుశీవతీ.వవఱ.స్త్రశీఙ.ఱఅ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, డిటిలు, రెవెన్యూ , సెర్ప్, ఏఓలు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## సిద్ధి అధ్యశ్రీ జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపిక

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 6.



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని సుద్దులం గ్రామానికి చెందిన సిద్ధి సుధాకర్ అర్చన దంపతులకు చెందిన అద్యశ్రీ జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాలకు 2026 బి 27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించిన పరీక్షలలో ఎంట్రన్స్ టెస్ట్ రాయగా ఇటీవల విడుదలైన జవహర్ నవోదయ ఫలితాల్లో ఉత్తీర్ణత పొంది 87.50 మార్కులతో 69వ. ర్యాంక్ సాధించి నిజామాబాద్ లోని జవహర్ నవోదయ విద్యాలయం చంద్రశేఖర్ నగర్ తండా (మల్లారం) పాఠశాలకు ఎంపికైందని విద్యార్థిని తల్లిదండ్రులు సుధాకర్ అర్చన పాత్రికేయులతో తెలిపారు. ఈ విద్యార్థిని విద్యభ్యాసం ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు కోటగిరి యశశ్రీ హై స్కూల్ లో చదివి జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాలకు ఎంపిక కావడంతో యశశ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలిపారు . ఈ విద్యార్థిని నవోదయ విద్యాలయానికి ఎంపిక కావడం పట్ల ఆమె తల్లిదండ్రులు మాట్లాడుతూ.... మా కూతురు జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపిక కావడంతో మా కుటుంబ సభ్యులందరం సంతోషం వ్యక్తపరుస్తున్నామన్నారు. గ్రామస్తులు సిద్ధి అద్యశ్రీకి అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జోగినిపల్లి రవీందర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 06, తెలంగాణ పత్రిక

రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు జోగినిపల్లి రవీందర్ రావు జన్మదినం సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, గ్రామ ప్రముఖులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్, కుటుంబ మహేందర్, కొనుకటి నాగయ్య, అనుముల దేవయ్య, ఉమ్మారెడ్డి అనిల్, పెంతల బాల్ రెడ్డి, ఎర్ర శ్రీనివాస్, కడుదుల తిరుపతి తదితరులు జోగినిపల్లి రవీందర్ రావు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న రవీందర్ రావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## చండూరు లో పేకాట రాయుళ్ల అరెస్ట్

చందూర్ తెలంగాణ పత్రిక జూన్ 6



నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరులో పేకాట ఆడుతున్న వారిని శుక్రవారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు.. స్థానిక ఓ లాడ్జ్ కొంత మందిపేకాట ఆడుతున్నట్లుగా సమాచారం రావటంతో చండూరు ఎస్సై సెలవులో ఉండడంతో గట్టుప్పల్ ఎస్సై సంజీవరెడ్డి, చండూరు హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు వెళ్లి రైడ్ చేశారు.. పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేయటంతో పాటు వారి వద్ద ఉన్న క్యాష్ ను స్వాదీన పరుచుకున్నారు.. ఎక్కడైన ఎవరైన పేకాట ఆడటంతో పాటు అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లుగా సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని, సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

## ట్రాక్టర్ కు నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు దుశ్చర్య

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 06 (తెలంగాణ పత్రిక):



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరిల్లా గ్రామంలో గుర్తు తెలియని దుండగులు ట్రాక్టర్‌కు నిప్పంటించిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత రైతు సల్ల మహేష్ తెలిపిన వివరాల ప్రకారం, తన వ్యవసాయ పొలం వద్ద ట్రాక్టర్‌ను నిలిపి ఇంటికి వెళ్లిన అనంతరం గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌కు నిప్పంటించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శనివారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగా ట్రాక్టర్ ఇంజిన్ భాగం పూర్తిగా కాలిపోయి ఉండటంతో రైతు దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఈ ఘటనలో ట్రాక్టర్‌కు గణనీయమైన నష్టం వాటిల్లినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఉద్దేశపూర్వకంగానే కొందరు దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఘటనపై బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ట్రాక్టర్‌కు నిప్పంటించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, రైతులు పోలీసులను కోరుతున్నారు.

# చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి

-పారిశుధ్య వాహనాలకు అప్పగించాలి
-ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి
-జల వనరులు సంరక్షించాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 06, తెలంగాణ పత్రిక





ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని, పారిశుధ్య వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి గ్రామంలోని ప్రగతి ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, జల సంరక్షణ, మహిళల రక్షణ, షి టీమ్, భరోసా కేంద్రం తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నాలుగు చెత్త బుట్టలు పంపిణీ చేయాలని, బట్ట సంచులు ఇవ్వాలని, గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి.. స్టీల్ ప్లేట్స్, గ్లాసులు, జగ్గులు ఇవ్వాలని ప్రతి వేడుకలకు ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శుభ్రం చేయించాలని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామస్థులను సెగ్రిగేషన్ షెడ్లకు తీసుకు వెళ్లాలని సూచించారు. నీటి ట్యాంకులను నెలకు మూడు సార్లు బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయిల్ పామ్, సన్న వడ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓలకు ప్రజలు సహకరించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ నెల 25 వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జల వనరులు సంరక్షించాలని, ఇంకుడు గుంతలు శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని, చెరువులు, గ్రామంలోని ఇంకుడు గుంతలు, పామ్ పాండ్ లు సిద్ధంగా ఉంచాలని పిలుపు నిచ్చారు. దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ నెల 1వ తేదీన జిల్లా వ్యాప్తంగా 2720 ఇందిరమ్మ ఇండ్లకు గృహ ప్రవేశాలు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దిన్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, సర్పంచ్ జ్యోతి, మిషన్ భగీరథ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల వేరు చేయడంపై అవగాహన ర్యాలీ

-99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 06, తెలంగాణ పత్రిక




99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల పట్టణంలోని పాత బస్‌స్టాండ్ పరిసర ప్రాంతంలో ఘన వ్యర్థాల నిర్వహణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగ నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఘన వ్యర్థాలను మూల స్థాయిలోనే తడి, పొడి, గృహ ప్రమాదకర వ్యర్థాలుగా వేరు చేయడం (సోర్స్ సెగ్రిగేషన్) యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. అలాగే సింగి ల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, నూతన ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు--2026 ప్రకారం వ్యర్థాలను వేరు చేయకుండా అందించే వారు, అలాగే నిబంధనలను ఉల్లంఘించే వ్యర్థ ఉత్పత్తిదారులపై జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడు తడి, పొడి, గృహ ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా అందించి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో టీజీపీసీబీ నోడల్ అధికారి, వ్యర్థాల నిర్వహణ కేంద్రం సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత మెగా క్యాన్సర్ క్యాంపు


-ప్రజలందరు ఉచిత మెగా క్యాన్సర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

చందూర్ తెలంగాణ పత్రిక జూన్ 6



స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ వారిచే ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్: చందూరు మున్సిపాలిటీ లో గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చందూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గారి సహకారంతో ఆదివారం నాడు స్టార్ హాస్పిటల్స్ హైదరాబాదు వారిచే చండూరు వాస్తవ్యులు డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు మరియు డాక్టర్ శిరీష బ్రెస్ట్ శస్త్ర శిక్షిస్తా నిపుణులు గార్లచే ఉచిత మెగా క్యాన్సర్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమం నందు సాధారణ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్, తల, మెడ క్యాన్సర్ లాంటి వాటిని స్క్రీనింగ్ మరియు ఇట్టి క్యాన్సర్ పరీక్షలకు విరామయి స్కాన్, పాప్ సమీర్ టెస్ట్, జుబ లాంటి టెస్టులు అవసరమైన వారికి ఉచితంగా అందిం చబడతాయి. ఈ క్యాంపు నందు సిగరెట్, బీడీ అలవాటు ఉన్నవారికి, పాన్, గుట్కా, జర్దా, వక్కలు నమిలే వారికి, కుటుంబంలో క్యాన్సర్ హిస్టరీ ఉన్నవారు, రక్తహీనత కలిగిన వారు, మలంలో రక్తము లేదా రక్త చారికలు వచ్చేవారు, అధిక మలబద్ధకం ఉన్నవారు, ఆకలి మందగించడం, బరువు తగ్గేయడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడేవారు, రెగ్యులర్గా ఆల్కహాల్ తీసుకునేవారు, మూత్రంలో రక్తంపడేవారు, అధిక తలనొప్పి, వాంతులు, చూపు మందగించడం మొదలైన లక్షణాలు ఉన్నవారు ఈ క్యాంపు నందు డాక్టర్లను సంప్రదించాలని తెలిపారు. దయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరి వెంట కర్నాటి శ్రీనివాసులు, చిలుకూరి అశోక్ లు ఉన్నారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పోగుల లక్ష్మయ్య




ముధోల్:06జూన్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పోగుల లక్ష్మయ్య శనివారం బాధ్యతలను చేపట్టారు. దీంతో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య ఆదేశాల మేరకు కళాశాల అధ్యాపకులు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మయ్య ను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గంగాధర్,డా. సంజీవ్ కుమార్, ప్రవీణ్ లాల్, ముస్కు రాజు, రావు, నరేష్, విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక “పర్యావరణ వారోత్సవములు

**చండూర్ తెలంగాణ పత్రిక జూన్ 6**

చందూరు మున్సిపాలిటీలో రెండు, ఎనిమిదో వార్డులు లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా పర్యావరణ వారోత్సవముల సభలు నిర్వహించారు. వైస్ చైర్మన్ భూతరాజు దశరథ మాట్లాడుతూ, “ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అన్ని అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేసి, పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో కూడిన ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని. తాగునీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ, డ్రైన్ల శుభ్రత, రహదారుల నిర్వహణ, వీధి దీపాల సక్రమ నిర్వహణ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సహకారంతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.”



2వ వార్డు కౌన్సిలర్ బుషిపాక వాసు, మాట్లాడుతూ వార్డులో ఈ మద్య చేపట్టిన కంపచెట్ల తొలగింపు, విధిదీపాల ఏర్పాటు గురించి తెలియజేసారు అలాగే కాలువల్లో చెత్త వేయకూడదు అని, ప్రజలు కూడా పరిశుభ్రత విషయంలో భాద్యతగా ఉండాలని, భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకోవాలని అయన తెలియజేసారు. చండూరు ASI మాట్లాడుతూ, ఇటీవల కాలంలో విద్యార్థులు మరియు యువత మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల పిల్లల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, తల్లితండ్రుల పర్యవేక్షణ లేకపోవడం వంటి కారణాల వల్ల కొందరు పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమములో భాగంగా కరపత్రాలు పంపిణి చేయడం జరిగింది. వార్డ్ ఆఫీసర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీలో ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

**కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 6.**

కోటగిరి మండలంలోని దేవుని గుట్ట గ్రామానికి వడిత్య లక్ష్మణ్ యశోద భాయి దంపతులకు చెందిన కుమారుడు వడిత్య శ్రీహరి ఇటీవల విడుదలైన ఇండియన్ ఆర్మీ (అగ్నివీర్) ఫలితాల్లో ఉద్యోగం సాధించడంతో అతనికి దేవుని గుట్ట తాండ గ్రామ పెద్దలు, నిజామాబాద్ జిల్లా సేవాలాల్ సేన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం జగదంబా మాత సేవలాల్ మహారాజ్ ఆలయానికి సమయపాలన తెలుపుటకు గడియారం విరాళంగా అందజేసిన గుగులోత్ సొమ్లు దంపతులకు, తాన్యా నాయక్ దంపతులు గ్రామ పెద్దలు సేవలాల్ సేన కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం సందర్భంగా



సీతారాం నాయక్ మాట్లాడుతూ.... తండా నుండి ఆర్మీ ఉద్యోగం సాధించడం పట్ల తాండ నాయక్ కరోభారితో పాటు గ్రామ పెద్దలు యువకులు చాలా సంతోషం వ్యక్తపరుస్తున్నామన్నారు. ఈ యువకుడికి ఆదర్శంగా తీసుకొని తండాలోని యువతి యువకులు ఉద్యోగాలు సాధించాలన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం దేవుని గుట్ట తండా గ్రామ యువకుడిగా దేశ ప్రజల కోసం సేవకుడుగా ఉంటూ దేశ దేశ రక్షణకు పాటుప డుతూ ప్రజల భద్రత కోసం పని చేయుటకు ఎంపిక కావడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోర్ర రవి నాయక్ తండా కరోబారి దేవుల నాయక్ గ్రామ పెద్దలు తవుర్య నాయక్ విట్టల్ నాయక్ పుండలిక్ నాయక్ బలరామ్ నాయక్ బిక్యా నాయక్ సేవాలాల్ సేన జిల్లా మండల అధ్య క్షులు సీతారాం తారాసింగ్ గ్రామ యువకులు కేతావ త్ సురేష్ రామ్ కిషన్ రవి సురేష్ రాజు పకీర సొమ్లు శంకర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో జీలుగు, జనుము విత్తనాలు

**-పిఏసిఎస్. గూడూరు, ఆగ్రో రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి.**

**గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 6. (తెలంగాణ పత్రిక):-**

మహబూబాబాద్ జిల్లా, పచ్చి ఎరువు / పచ్చిరొట్ట ఎరువు ఉపయోగాలు:- గ్రీన్ మాన్యూర్ అంటే పచ్చిగా ఉన్న మొక్కలను నేలలో కలిపి ఎరువుగా ఉపయోగించడం. సాధారణంగా జనుము, జీలుగులు, కాపీ వంటి పంటలను పెంచి నేలలో కలుపుతారు. గ్రీన్ మాన్యూర్ ఉపయోగాలు:- నేల సారాన్ని పెంచుతుంది. నేలలో సేంద్రియ పదార్థం పెరుగుతుంది. నత్రజని వంటి పోషకాలు పెరుగుతాయి. రసాయన ఎరువుల అవసరాన్ని



తగ్గిస్తుంది. ముఖ్యంగా పప్పుధాన్య గ్రీన్ మాన్యూర్ పంటలు గాలిలోని నత్రజనిని నేలలో నిల్వ చేస్తాయి. నేల నిర్మాణాన్ని మెరుగు పరుస్తుంది. నేల మెత్తగా మారి వేర్లు బాగా పెరుగుతాయి. నీరు నిల్వ ఉండే సామర్థ్యం పెరుగుతుంది. కలుపు మొక్కలను తగ్గిస్తుంది. గ్రీన్ మాన్యూర్ పంటలు వేగంగా పెరిగి కలుపును అణచివేస్తాయి. నేలలో ఉపయోగకరమైన సూక్ష్మజీవులు పెరిగి పంట ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. తదుపరి పంట దిగుబడి పెరుగుతుంది. ఎప్పుడు నేలలో కలపాలి? పూలు రావడానికి ముందు 30--45 రోజుల వయసులో దున్ని నేలలో కలపడం మంచిది. కావలిసిన పత్రాలు:- ఆధార్ కార్డు జిరాక్స్, పట్టా పాస్ బుక్ జిరాక్స్, ధర: 2452.50 రూపాయలకు 30 కిలోల జీలుగు సంచి లభిస్తుందని గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ తెలిపారు.

# దొంతి వేణుగోపాల స్వామి గుడి గోశాలకు నాలుగు ట్రాక్టర్ల గడ్డి గాసం అందజేత







**-ప్రమిద ట్రస్ట్ సామాజిక సేవ ఆధ్వర్యంలో**

**వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 06 (తెలంగాణ పత్రిక):**

శివంపేట మండలం దొంతి గ్రామంలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ గోశాలలోని వందకు పైగా ఆవులు, దూడలకు ప్రమిద ట్రస్ట్ ఆధ్వర్యంలో నాలుగు ట్రాక్టర్ల గడ్డి గాసం అందజేశారు. గో సంరక్షణకు తమ వంతు సహకారం అందిస్తూ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం స్థానికుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా ప్రమిద ట్రస్ట్ అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ, గోశాలలో ఉన్న మూగజీవాల ఆకలి తీర్చడంలో తమకు అవకాశం రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఆవుల సేవ భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానం కలిగి ఉందని, గోమాతల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రమిద ట్రస్ట్ సభ్యులందరికీ, ఎస్‌జీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, జిల్లా అధ్యక్షుడు అశోక్ జింక కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించే శక్తి, అవకాశం భగవంతుడు తమకు ప్రసాదించాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. సమాజ సేవతో పాటు మూగజీవాల సంరక్షణకు కట్టుబడి ఉన్న ప్రమిద ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గోశాలలోని ఆవులకు గడ్డి గాసం అందజేసి వాటి సంక్షేమం కోసం తమ వంతు సహాయాన్ని అందించారు. ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామస్థులు, భక్తులు అభినందిస్తూ ప్రమిద ట్రస్ట్ సభ్యులను ప్రశంసించారు. గో సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు.

# శంషాబాద్ జోన్ 119 డివిజన్ యూత్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సాయి కిరణ్ గౌడ్

**రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 06 తెలంగాణ పత్రిక.**

శంషాబాద్ జోన్ 119 డివిజన్ యూత్ జనరల్ సెక్రటరీ గా సాయి కిరణ్ గౌడ్ (పెట్రోల్ సాయి) నియమితులయ్యారు. భారత రాష్ట్ర సమితి రాజేంద్ర నగర్ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా సాయి కిరణ్ గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. సందర్భంగా సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకు ంటానని పార్టీ



అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కొనమల్ల శ్రీనివాస్, చిన్న గండు రాజేందర్, బుచ్చిరెడ్డి, హనుమంతు ముదిరాజ్, వెంకట్ రెడ్డి,రమేష్ రాథోడ్, రమేష్ రాచమల్ల, జీవీపీ సాగర్, శ్రీకాంత్, రజనీకాంత్ రాచమల్ల కార్తీక్,మల్లేష్ మంచాల,మంచర్ల కిట్టు, శేఖర్ రోవన్ మణికంఠ పాల్గొన్నారు.

# 10వ బహిరంగ ఇసుక వేలం పాట



**ముధోల్:07జూన్(తెలంగాణపత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ తహసి ల్దార్ కార్యాలయంలో ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు బహిరంగ ఇసుక వేలం పాటను నిర్వహించనున్నట్లు ముధోల్ తహసిల్దార్ శ్రీలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఏలాంటి అనుమతి పత్రాలు లే కుండా అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను పట్టుకున్నామన్నారు. పట్టుకున్న ఇసుక హైచర్, టిప్పర్లు 04, టాక్టర్ 03 వేలం పాట చేస్తు న్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు వేలం పాటలో రూ.1000 పాల్గొ న్నారు.

# మిర్యాలగూడ లో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వర్క్స్ బోర్డ్ ఇన్స్పెక్టర్



**మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 6:(తెలంగాణ పత్రిక):-**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో శనివారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. లంచం తీసుకుంటూ వర్క్స్ బోర్డ్ అధికారి ఏసీబీ అధికారులకు దొరికారు. వివరాల్లోకి వెళ్ళగా మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో బాధితుడు నుంచి పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అవినీతి నిరోధక శాఖ అధికారులు వర్క్స్ బోర్డ్ ఇన్స్పెక్టర్ మహముద్ ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సప్లమెంటరీ నివేదికను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు పంపేందుకు కాను లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు వల పన్ని అతడిని పట్టుకున్నారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని మందుల వారి కాలనీలో ఉన్న ఇన్స్పెక్టర్ మహముద్ నివాసం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నరు. ఇంకా పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఉపాధి హామీ పనుల చోట బడిబాట కార్యక్రమం

**-బడి ఈడు పిల్లల నమోదుకు రామంచ లో ప్రత్యేక కార్యక్రమం**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 06. (తెలంగాణ పత్రిక):**

ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాలపై ఉపాధ్యాయ బృందం అవగాహన కల్పించి బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని కోరారు. శనివారం జిల్లాలోని చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనులు జరుగుతున్న క్షేత్రాలను సందర్శించి విద్యార్థుల నమోదుకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ చేయూతకు తోడు దాతల సహకారంతో రామంచ పాఠశాలలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకుని మన ఊరి బడిని బలోపేతం చేయాలని ప్రధానోపాధ్యాయులు వై.వి.సురేష్ కుమార్ కోరారు. అలాగే గ్రామంలోని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు అంగన్వాడీ టీచర్ రామవ్వతో కలిసి ఉపాధ్యాయ బృందం సునీత, ఆబేద బేగం, నాగమణి, వరప్రసాద్, యాదయ్య లు ఇంటింటి సర్వే చేపట్టడం జరిగింది.

# శంషాబాద్ పరిధిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

**రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 06 తెలంగాణ పత్రిక.**

శంషాబాద్ పరిధిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం పోలీసులు గుర్తించిన సంఘటన శనివారం నాడు చోటుచేసుకుంది. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం డంపింగ్ యార్డ్ దగ్గర ఆర్కే గార్డెన్ లేఔట్ లో గల ఓపెన్ ప్లాటు చెట్టు కింద ఒక గుర్తు తెలియని మహిళ శవం ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా ఓ మహిళ 28 -35 సంవత్సరాల వయసు గల మృతురాలు స్కై బ్లూ కలర్ టాప్ బ్లూ కలర్ లెగ్గిన్ ధరించి చెట్టు కింద పడి ఉండి తల చేతులు కుళ్ళిపోయిన స్థితిలో ఉన్నాయని మిగతా శరీర భాగాలకు ఎటువంటి గాయాలు కనిపించలేదని మృతురాలు మూడు నుండి ఐదు రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి మార్చురికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్


# హైదరాబాద్‌లో ఆరు లైన్ల భారీ ఫ్లైఓవర్

-ఈ రూట్లో వెళ్లేవారికి తప్పనున్న ట్రాఫిక్ కష్టాలు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్ వాసులకు గుడ్‌న్యూస్. నగరంలో మరో భారీ ఫ్లైఓవర్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. కాటేదాన్ నుంచి శంషాబాద్ రోడ్ వరకు ఆరు లైన్ల భారీ ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తి అవ్వగా.. త్వరలో నిర్మాణ పనులు మొదలుకానున్నాయి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు మరో కొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి మొగ్గ చూపింది. కొత్తగా నగరంలో ఆరు లైన్ల బై డైరెక్షనల్ గ్రేడ్ సెపరేటర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కాటేదాన్ నుంచి శంషాబాద్ రోడ్ వరకు మైలార్‌దేవ్ పల్లి మీదుగా ఈ ఫ్లైఓవర్ ఉంటుంది. దాదాపు రూ.189.68 కోట్ల వ్యయంతో ఈ ఫ్లైఓవర్ నిర్మించారు. ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా.. ఏజెన్సీ ఎంపిక కోసం ఆమోదం తెలిపారు. ఈ మేరకు తెలంగాణ మున్సిపల్ శాఖ ఆమోదం తెలిపింది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వైపు వెళ్లేవారికి.. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రాక్చర్‌లో భాగంగా ఈ ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వైపు వెళ్లేవారికి ట్రాఫిక్ ఇబ్బందులు తప్పనున్నాయి. కాటేదాన్, మైలార్‌దేవ్ పల్లి ప్రాంతంలో వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇది పూర్తయితే స్థానికంగా ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు పరిశ్రమలు, వ్యాపార సంస్థలకు కూడా ప్రయోజనం చేకూరనుంది. ప్రస్తుతం ఈ ప్రాంతాల్లో వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నూతన ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రభుత్వం అడుగులు వేసింది. ఇది పూర్తయితే మూడు జంక్షన్ల వద్ద ట్రాఫిక్ ఫ్రీ జర్నీ సదుపాయం లభించనుంది. టెండర్ల ప్రక్రియ పూర్తి టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తి చేయగా.. ప్రముఖ కంపెనీ కేఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ లిమిటెడ్ ఎంపికైంది. ఈ సంస్థ రూ.189.68 కోట్లకు కోడ్ చేయడంతో అధికారులు ఫైనల్ చేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కావడంతో త్వరలోనే ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి కానున్నాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు తరచూ వేలాదిమంది వస్తూ ఉంటారు. దీంతో ఈ మార్గంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ భారీ వంతెన వల్ల శంషాబాద్ వైపు వెళ్లేవారికి ట్రాఫిక్ రద్దీ లేని ప్రయాణ సౌకర్యం లభించనుంది. అలాగే చంద్రాయణగుట్ట, బండ్లగూడ, ఫలక్‌నుమా, బహదూర్ పులా ప్రాంతాల్లో కూడా ట్రాఫిక్ రద్దీ తగ్గనుంది. కాగా నగరంలో కోటి మందికిపైగా జనం నివసిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుండగా.. ప్రభుత్వం ఎక్కడిక్కడ ఫ్లైఓవర్లను నిర్మిస్తోంది. ఇప్పటికే నగరంలో అనేక చోట్ల ఫ్లైఓవర్లు ఉండగా.. మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. రానున్న రోజుల్లో మరిన్ని ఫ్లైఓవర్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది.

# మహిళల భద్రత ప్రధాన లక్ష్యం

-ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ
-ప్రాంతాలలో గ్రామ సభలు..

జూన్ 6 ఖమ్మం తెలంగాణ పత్రిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగభూపాలెం, పాత అంజనాపురం, కొత్త అంజనాపురం, కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 4 ఇంక్లైన్, 3 ఇంక్లైన్, ప్రశాంతినగర్, జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుండెపూడి, ఏదుల్ల బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో గల సింగిరెడ్డిపల్లి, పాత రెడ్డిపాలెం మరియు మణుగూరు మునిసిపాలిటీ, భద్రాచలం గ్రామపంచాయతీలలో గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు మహిళల భద్రత, మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలు, మహిళలకు సంబంధించిన చట్టాలు మరియు సెక్షన్లు, మహిళల సంక్షేమ పథకాలు, పోక్సో చట్టం, షీ బాక్స్ వినియోగం, టి సేఫ్ వినియోగం, షీ టీమ్స్ మరియు భరోసా సెంటర్లో పాత్ర, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలు పట్ల, రోడ్డు భద్రత మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించడం జరిగింది. అత్యవసర పరిస్థితిలలో చేయవలసిన టోల్ ఫ్రీ నెంబర్లు మహిళా భద్రత విభాగం హెల్ప్ లైన్ నెంబర్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, అత్యవసర సేవల నెంబర్ 112 లపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, అంగన్వాడి ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ రైతుల్లో ఆందోళన

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 06 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండలంహస్తాల్ పూర్ గ్రామ శివారులో రెండు, మాసాయపేట మండలం కొప్పులపల్లి గ్రామ పరిధిలో మూడు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురైన ఘటన రైతుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గుర్తుతెలియని దుండగులు రాత్రి వేళల్లో వ్యవసాయ బోర్ల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లను కిందకు దించి ధ్వంసం చేసినట్లు సమాచారం. దుండగులు ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి వాటిలో ఉండే విలువైన రాగి తీగలు, కాపర్ వైర్లు, ఆయిల్‌ను దొంగిలించి పరారయ్యారు. ఒకేసారి ఐదు ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురికావడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సాగు పనులు కొనసాగుతున్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో బోర్లు పనిచేయక పంటలకు నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక పోలీసులు సంఘటనా స్థలాలను పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్ల నష్టంపై అంచనా వేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. గ్రామాల పరిసర ప్రాంతాల్లో రాత్రి వేళల్లో పోలీసు గస్తీని పెంచాలని, వ్యవసాయ విద్యుత్ పరికరాల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవల పలు ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్ చోరీలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకుని దుండగులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వీలైనంత త్వరగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

# జగిత్యాల 8వ వార్డులో దుర్గంధం వెదజల్లుతున్న మురుగు కాలువలు

-కాలనీవాసుల ఆందోళన

జగిత్యాల, జూన్ 6, (తెలంగాణ పత్రిక ):



జగిత్యాల పట్టణంలోని 8వ వార్డు గోత్రాల కాలనీలో మురుగు కాలువలు దుర్గంధం వెదజల్లుతూ స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఈ సమస్యపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాలువల నుంచి వస్తున్న దుర్వాసన కారణంగా ప్రజలు ముక్కు మూసుకుని ఇళ్లలోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. అంతేకాకుండా కాలువల్లో పేరుకుపోయిన మురికి వల్ల దోమలు, క్రిమికీటకాలు విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎండాకాలంలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, రానున్న వర్షాకాలంలో మరింత తీవ్ర సమస్యలు తలెత్తే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మురుగు కాలువలను శు భ్రపరచి, దుర్గంధ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట (తెలంగాణ పత్రిక)జూన్ 6



చిన్న శంకరంపేట మండలం కామారం తండా గ్రామంలో గ్రామ సర్పంచ్. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు హలావత్ మోహన్ నాయక్ గారి అధ్యక్షతన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో, గ్రామంలో పారిశుద్ధ్యం గురించి పర్యావరణ పరిరక్షణ గురించి చర్చించడం జరిగింది. రాబోయే వర్షాకాలంలో చేపట్టవలసిన కార్యక్రమంలో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పద్మ, ఉప సర్పంచ్ విజయ, వార్డ్ నెంబర్లు, ౫ా మోహన్, సుభాష్, చందర్, సుశీల, గోపాల్, శాంతి, మరియు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచ్, ౫ాశీ మధులిక, ఆశా వర్కర్ శోభా, అంగన్వాడి టీచర్లు, మాజీ వార్డ్ మెంబర్లు, తండా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులో భాగంగా పర్యావరణ వారోత్సవాలు

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 6:(తెలంగాణ పత్రిక):-





మిర్యాలగూడ పట్టణంలో "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల యాక్షన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక 40 మరియు 43వ వార్డులలో ప్రత్యేక వార్డు సభ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ - బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష - నవీన్ కుమార్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకటేష్ 43వ వార్డ్ కౌన్సిలర్ షబానా ఆయుబ్ పాల్గొని, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 40 మరియు 43వ వార్డుల పరిధిలోని స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోనే వార్డుల అభివృద్ధే ధ్యేయంగా ఈ 99 రోజుల ప్రణాళిక సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. వార్డుల్లో డ్రైనేజీ, సిసి రోడ్లు, తాగునీరు మరియు విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అక్కడికక్కడే మున్సిపల్, ఇతర శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా పచ్చని మిర్యాలగూడ నిర్మాణమే లక్ష్యంగా ఈ 99రోజుల యాక్షన్ ప్లాన్ ముందుకు సాగుతుందని అన్నారు. ?ఈ కార్యక్ర మంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతి నిధులు, పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# కౌన్సిల్ సమావేశాల్లో ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలి





కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, జూన్ 6: (తెలంగాణ పత్రిక)

మున్సిపల్ కార్పొరేషన్‌లో సిపిఐ పక్ష బలాన్ని సమర్థవంతంగా చాటుతూ, కౌన్సిల్ సమావేశాల్లో ప్రజాసమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేయాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన సిపిఐ పక్ష కార్పొరేటర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిపిఐ కార్పొరేటర్లు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి పార్టీ ప్రతిష్టను మరింత పెంచాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ పౌర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రాబోయే కౌన్సిల్ సమావేశాల్లో ప్రజల సమస్యలను బలంగా ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పట్టణంలోని బస్తీలు, వార్డుల వారీగా డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు తదితర స్థానిక సమస్యలను గుర్తించి, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. కార్పొరేటర్లు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రణాళికాబద్ధంగా కార్పొరేషన్ అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతోందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా ఈ నెల 10న నిర్వహించనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్పొరేటర్లు, పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బూర్గంపాడు మండలంలో బెల్ట్ షాపులు జోరు

-మొద్దు నిద్రపోతున్న ఎక్సైజ్ అధికారులు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 6

బూర్గంపాడు మండలంలో బెల్ట్ షాపులు జోరుగా కొనసాగుతున్నాయి ఎక్సైజ్ అధికారులు మొద్దు నిద్ర పోతున్నట్టు కనిపిస్తుంది. వైన్ షాపుల సిండికేట్ వల్ల అధిక ధరలు కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో పట్టణాలు, గ్రామాలలో వైన్ షాపులు సిండికేట్‌గా మారి బెల్ట్ షాపులను విపరీతంగా పెంచుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారిక ధరల కంటే అధికంగా మద్యం విక్రయించడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో ఒక్కో బాటిల్‌పై రూ.50 నుంచి రూ.200 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బూర్గంపాడు మండలంలో బెల్ట్ షాపులు దందా జోరుగా కొనసాగుతుంది ఏజెన్సీ ప్రాంతం కావడం వలన అమాయక గిరిజనులను బెల్ట్ షాప్ యజమానులు నిలువు దోపిడీ చేస్తున్నారు. రోజంతా కష్టపడిన డబ్బును బెల్ట్ షాపులకి ధారపోయవలసి వస్తుందని గిరిజనులు ఆవేదనస్తుతున్నారు. ఇదేమిటి అని అడిగితే ఎక్సైజ్ అధికారులకు ప్రభుత్వ



అధికారులకు పోవాల్సిన ముడుపులు పోతున్నాయని మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని సిండికేట్ యజమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మద్యం కూడా కల్తీ మద్యం అమ్ముతున్నారని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి బూర్గంపాడు మండలంలో జరుగుతున్న బెల్ట్ షాపు దందాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనధికార బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో కూడా మద్యం అందుబాటులోకి తీసుకురావడంతో యువత, కూలీలు మద్యం వ్యసనానికి గురవుతున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. కుటుంబాల ఆదాయం మొత్తం మద్యానికే ఖర్చవడంతో అనేక కుటుంబాలు




అప్పుల బారిన పడుతున్నాయి. అధిక ధరలు, అప్పుల ఒత్తిడి, కుటుంబ కలహాల కారణంగా కొంతమంది మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్న ఘటనలు బూర్గంపాడు మండలంలో చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. బెల్ట్ షాపుల నియంత్రణలో అధికారుల నిర్లక్ష్యం ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. సిండికేట్ విధానంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని అక్రమ బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని, మద్యం విక్రయాలను నియంత్రించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళపై దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు -- ఇద్దరు నిందితుల అరెస్టు

-తూప్రాన్ సీఐ వెంకట్ రాజా గౌడ్

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 06 (తెలంగాణ పత్రిక):

తూప్రాన్ సబ్‌డివిజన్ పరిధిలోని వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళపై దోపిడీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. ఈ విషయాన్ని తూప్రాన్ సీఐ వెంకట్ రాజా గౌడ శుక్రవారం వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మే 30న వెల్దుర్తి మండల కేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్ సమీపంలో రామాయపల్లి గ్రామం, రాపర్తి రాజమ్మ అనే మహిళను నిందితులు మద్దూర్ శ్రీకాంత్, ఎండీ శైలాని ఆటోలో ఎక్కించుకున్నారు. ఆమెను అరెగూడకు తీసుకెళ్తామని నమ్మించి ఆటోలో తీసుకెళ్లిన నిందితులు, అనంతరం బస్వాపూర్ గ్రామ శివారులోని చెరువు కట్ట ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ కత్తితో బెదిరించి మహిళ వద్ద ఉన్న బంగారు చెవి కమ్మలను బలవంతంగా లాక్కొని పరారయ్యారు.



బాధితురాలి ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ మరియు ఇతర సమాచారాన్ని పరిశీలించిన పోలీసులు నిందితుల కదలికలను గుర్తించారు. ఈ క్రమంలో శుక్రవారం తూప్రాన్ సమీపంలోని నర్సాపూర్--తూప్రాన్ బ్రిడ్జి వద్ద నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. నిందితుడు మద్దూర్ శ్రీకాంత్ వద్ద నుంచి దోపిడీకి ఉపయోగించిన ఆటో (నంబర్: ౦+ 35ఏ 0627)ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే దోపిడీ చేసిన బంగారు చెవి కమ్మలను కొత్తూరులోని కృష్ణా జ్యువెలరీ షాపులో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును తూప్రాన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రాజ్ గౌడ్, వెల్దుర్తి ఇన్‌చార్జి ఎస్ఐ జ్యోతి ఆధ్వర్యంలో పోలీసులు గోవర్ధన్ రావు, కృష్ణ, సురేష్, మహేష్ తదితరులు సమర్థవంతంగా దర్యాప్తు చేసి ఛేదించారు. అరెస్టు చేసిన నిందితులు నర్సాపూర్ మండలానికి చెందిన మద్దూర్ శ్రీకాంత్ (30) మరియు ఎండీ శైలాని (27)గా పోలీసులు గుర్తించారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల చాకచక్యంతో తక్కువ సమయంలోనే కేసు ఛేదించబడటంతో బాధితురాలు ఊరట వ్యక్తం చేయగా, ప్రజలు కూడా పోలీసులను అభినందించారు.

# ప్రణాళికాబద్ధంగా కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసుకుందాం

-ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, జూన్ 6:(తెలంగాణ పత్రిక)

ప్రణాళికాబద్ధంగా మున్సిపల్ కార్పొరేషన్‌ను అభివృద్ధి చేసుకుంటూ, ప్రతి డివిజన్‌లో ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మేయర్ మూడ్ గణేష్ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నగర అభివృద్ధి కోసం చేపట్టే పనులను ప్రాధాన్యతా క్రమంలో కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ముఖ్యంగా ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమ స్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయంగా నీటి సరఫరా చేయాలని సూచించారు. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పన కోసం పాలకవర్గం



నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న నీటి సరఫరా పథకానికి సంబంధించిన పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అవి పూర్తయిన అనంతరం కార్పొరేషన్ పరిధిలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కార్పొరేషన్‌లో సిబ్బంది కొరత ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, త్వరలోనే ఉన్నతాధికారులతో చర్చించి అదనపు సిబ్బంది నియామకాలకు చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని చెప్పారు. విద్యుత్, పారిశుద్ధ్యం, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు.

# అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ





-తక్షణమే ఆ కుటుంబానికి రూ. 20వేల ఆర్థిక సాయం అందజేత


-ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ..

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 6:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కలల్వాడలో ఒక ఇంట్లో చోటుచేసుకున్న ఘోర అగ్నిప్రమాదం ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో దుర్మరణం పాలైన చంద్రమ్మ, లక్ష్మణ్, ప్రణీత భౌతిక కాయాలను స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి, పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. వారిని ఓదార్చుతూ ఈ కష్టకాలంలో గుండె నిబ్బరంతో ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం అగ్నిప్రమాద తీవ్రతకు పూర్తిగా దెబ్బతిన్న, కాలిబూడిదైన ఇంటిని ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ ప్రమాద ఉదంతాన్ని, బాధితుల పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తక్షణ సహాయంగా మృతుల దహన సంస్కారాల నిమిత్తం రూ 20 వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

-రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు





తెలంగాణ పత్రిక జూన్ 06 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :

రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు,సి.పి.లు,ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని,ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు.ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని,అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యాపరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు.ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని,ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు, సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు ఎప్పటికప్పుడు స్పందించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మహిళా అభ్యర్థుల తనిఖీలో మహిళ కానిస్టేబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... జిల్లాలో 1 వేయి 204 మంది అభ్యర్థులు నీట్-2026 పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 5 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకొని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వర్షాల దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగిందని,రవాణా సంబంధిత ఏర్పాట్లు చేయడం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి.రాములు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖాధికారి లలిత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ

-రెవిన్యూ కాలనీల్లో
-భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్..



జూన్ 6 ఖమ్మం తెలంగాణ పత్రిక

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారు జామున భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ, రెవెన్యూ కాలనీల్లో కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరియైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 37 ద్విచక్ర వాహనాలను, 02 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి డిఎస్పి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, గంజాయి,మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే నష్టాల గురించి తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించవలసిందిగా కోరారు.మహిళలు ఉ పిల్లల భద్రత గురించి పలు సూచనలు చేశారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులతో మాట్లాడి వారి పరిష్కారాన్ని కృషి చేస్తానని, విపత్కర సమయాలలో ఆపదలో ఉన్నప్పుడు డేల్ 100నకు ఫోన్ చేసి పోలీసువారి సేవలు పొందాలని సూచనలు చేశారు. సుమారు 90 మందికి పైగా పోలీసు అధికారులు మరియు సిబ్బంది కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో పాల్గొన్నారు. ఈ ఆపరేషన్ లో భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, ఇన్స్పెక్టర్ నాగరాజు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిఆర్పిఎఫ్ సిబ్బంది, ట్రాఫిక్ మరియు స్టేషన్ల సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, నార్కోటిక్స్ స్నీఫర్ డాగ్ పాల్గొన్నారు.

# రుతుపవనాల రాక నేపథ్యంలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు



తెలంగాణ పత్రిక జూన్ 06 నిర్మల్ జిల్లా ప్రతినిధి :

మరో రెండు రోజుల్లో రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని తాకనున్న నేపథ్యంలో జిల్లాల్లో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన హైదరాబాద్ నుండి వరి కొనుగోలు ప్రక్రియ,ఈ నెల 9న నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం, అలాగే నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు.తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా మిల్లులు, గోదాములకు తరలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఖాళీ అయ్యాయని, మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జూన్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా నుంచి లబ్ధిదారులను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు

-2014 నుంచి 2024 మధ్య సగటున 50 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు
-గతంతో పోల్చితే ఇదే అతి తక్కువ బొగ్గు స్టాక్
-చేయబోయే పనిపై సంపూర్ణ అవగాహన కోసమే సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన
-కాంట్రాక్టులు మధ్యలో ఆపేసిన ఉదంతాల వల్లే ఈ నిబంధన అమలు
-మెడికల్ బోర్డుపై బాధితులు, యాజమాన్యం ఫిర్యాదుల నేపథ్యంలో కొనసాగుతున్న ఏసీబీ విచారణ
-మెడికల్ బోర్డు కేసులో ఇప్పటికే ఇద్దరి అరెస్టు
-సింగరేణి యాజమాన్యం వివరణ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 6

137 ఏళ్లుగా మైనింగ్ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ దశాబ్దాలుగా దక్షిణాదిలో పలు రాష్ట్రాలకు నిరాటంకంగా బొగ్గు రవాణా చేస్తోంది. ఇందుకోసం సింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గును రైలు మార్గం, రోడ్డు మార్గం ద్వారా ప్రతి నిత్యం రవాణా చేయడం జరుగుతోంది. 39 గనులు ఉన్న సింగరేణిలో నిత్యం బొగ్గు ఉత్పత్తి, రవాణా జరుగుతున్న నేపథ్యంలో కొంత మొత్తంలో బొగ్గు స్టాక్ గా ఉండటం అత్యంత సహజం. ఎంత స్టాక్ ఉందంటే ఈ ఏడాది కూడా సింగరేణి సంస్థలో ఈ నెల 4వ తేదీ వరకు 26.51 లక్షల టన్నుల బొగ్గు వివిధ ఏరియాల్లోని గనులు, సీహెచ్పీల్లో నిలువగా ఉంది. ఇది గత పదేళ్ల స్టాక్ చరిత్రలో అత్యల్పం. స్టాక్ గా ఉన్న బొగ్గును ఎప్పటికప్పుడు రైలు మార్గం రోడ్డు మార్గం ద్వారా అవసరమైన వినియోగదారులకు రవాణా చేయడం జరుగుతుంది. ఇది బొగ్గు కంపెనీలలో ఒక సహజమైన రవాణా పరిణామం. గతంలో సగటున 50 లక్షల నిల్వలు.. ముఖ్యంగా బొగ్గు ఉత్పత్తి ఎక్కువగా జరిగే నవంబరు నుంచి మే మాసాల మధ్య బొగ్గు నిల్వలు పేరుకుపోతూ ఉంటాయి. ఇలా ఉన్న బొగ్గు నిల్వలను పలు కారణాల వల్ల ఉత్పత్తి తగ్గిన సమయంలో వీటిని రోడ్డు, రైలు మార్గాల ద్వారా థర్మల్ కేంద్రాలకు సరఫరా చేస్తూ రావడం ఏళ్ల తరబడి కొనసాగుతూ వస్తున్న ఆనవాయితీ. 2014 నుంచి కూడా ఇదే విధంగా బొగ్గు నిల్వలు ఉంటున్న విషయం గమనార్హం. 2015-16లో 70 లక్షల టన్నులు, 2016-17 లో 74 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు రికార్డు అయింది. 2014 నుంచి 2024 వరకు సగటును 50 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు గనులు, సీహెచ్పీల వద్ద ఉన్న విషయం గమనార్హం.

-వర్షాకాలం థర్మల్ విద్యుత్ అవసరాల కోసం స్టాక్ అత్యవసరం కూడా..

ముఖ్యంగా వర్షాకాలం కోసం కూడా బొగ్గు నిల్వలు ఉండటం అత్యవసరం. లేనిపక్షంలో థర్మల్ కేంద్రాలకు సరిపడా బొగ్గును రవాణా చేయలేని పరిస్థితులు ఉంటాయి. థర్మల్ పవర్ స్టేషన్ల అవసరాలకు 15 రోజులపాటు సరిపడేలా కనీసం 30 లక్షల టన్నుల బొగ్గు నిల్వలను సిద్ధంగా ఉంచడం జరుగుతుంది. తద్వారా వర్షాకాలంలో విద్యుత్ కేంద్రాలకు నిరాటంకంగా బొగ్గు సరఫరా చేయడానికి అవకాశం ఉంటుంది. దేశంలో ప్రతీ బొగ్గు కంపెనీ వద్ద కూడా ఇలాంటి నిల్వలు ఉండటం అత్యంత సహజం. అవసరం కూడా.

-సైట్ విజిట్ సర్టిఫికేట్ ఎందుకు ప్రవేశపెట్టామంటే...

సింగరేణి కాలరీస్ లో ఓవర్ బర్డెన్ తొలగింపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు అతి కీలకమైనది. సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే బొగ్గు పొరలపై ఉండే పై మట్టి (ఓవర్ బర్డెన్) ను సకాలంలో తొలగించాల్సి ఉంటుంది. ఈ ఓవర్ బర్డెన్ తొలగింపు పనులను కాంట్రాక్టర్ల ద్వారా చేపట్టడం జరుగుతుంది.
సింగరేణి కాంట్రాక్టులను బహిరంగ టెండర్ల ద్వారానే కాంట్రాక్టర్లకు అప్పగించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎక్కువశాతం ఓవర్ బర్డెన్ టెండర్లలో, కాంట్రాక్టర్లు స్థానిక భౌగోళిక-- గనుల పరిస్థితులు, సామాజిక--రాజకీయ పరిస్థితులు, మౌలిక వసతులు మొదలైన వాటిని సమగ్రంగా అంచనా వేయకుండా టెండర్లలో పాల్గొంటున్నారు. స్థానిక పరిస్థితులపై అవగాహన, అంచనా లేక కొందరు కాంట్రాక్టర్లు ఓవర్ బర్డెన్ పనులను ఆపివేయడం లేదా మందకొడిగా నిర్వహించడం వంటివి చేశారు. దీని ఫలితంగా పనితీరు దెబ్బతిని, సింగరేణికి బొగ్గు ఉత్పత్తి లో నష్టం, కాంట్రాక్టర్లకు ఆర్థిక నష్టం జరుగుతూ, న్యాయ సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయి. శ్రీరాంపూర్ ఓసీ-2 ప్రాజెక్టులో, శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకే ఓసీలో సైట్ను సరిగ్గా అంచనా వేయకపోవడం వల్ల ఓవర్ బర్డెన్ తొలగింపు పనులను మధ్యలో వదిలేయడం జరిగింది. ఫలితంగా కంపెనీ నిర్దేశించుకున్న లక్ష్యాలకు విఘాతం కలిగింది.

-సైట్ విజిట్ ముఖ్య ఉద్దేశం ఇదే..

టెండర్లలో పాల్గొనే వారు పని ప్రదేశ పరిస్థితులు, భద్రతా ప్రమాణాలు, పనుల పరిధి తదితర అంశాలను పూర్తిగా అవగాహన చేసుకోవడమే సైట్ విజిట్ ముఖ్య ఉద్దేశం. అన్ని పరిస్థితులు, మార్పులను పరిగణలోకి తీసుకొని రేట్లు కోట్ చేస్తాడని నిర్ధారించడమే దీని లక్ష్యం. ఇది పోటీని పరిమితం చేయడానికి మాత్రం కాదు. ఆరోగ్యకరమైన పోటీ పనుల సమర్ధవంతమైన అమలుకు దోహదపడేందుకు తీసుకున్న చర్య. సంపూర్ణ అవగాహనతో పకడ్బందీ ప్రణాళికతో ఓబి తొలగింపు జరుగుతుందని భావిస్తూ తీసుకున్న చర్య .

-ఎప్పటి నుంచి ప్రవేశపెట్టారు.. ఫలితం ఎలా ఉంది..

సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన కేవలం సింగరేణిలోనే కాదు అనేక ప్రభుత్వ సంస్థలలో, ప్రైవేటు సంస్థల్లో కూడా ఇప్పటికే అమలులో ఉంది. సింగరేణిలో మే 2025 నుండి ఓవర్ బర్డెన్ టెండర్లకు సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనను ప్రవేశపెట్టారు. ఈ విధానం ఇప్పటికే జీఎంబిసి (గుజరాత్), జిఐపిసిఎల్ ఎన్ ఎం డి సి ఎన్ఎండిసి కొన్ని సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఈపీసీ కాంట్రాక్టుల్లో అమల్లో ఉంది. సింగరేణిలోనే 2018, 2021, 2023 సంవత్సరాల్లో కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లకు సీఎం పిడిఐ (కోల్ ఇండియా అనుబంధ సంస్థ) సలహా మేరకు సైట్ విజిట్ సర్టిఫికేట్లు తప్పనిసరిగా చేశారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన అమలులోకి వచ్చిన తర్వాత మంజూరైన టెండర్లు ఎలాంటి సమస్యలు లేకుండా మంచి పనితీరుతో కొనసాగుతున్నాయి. సదరు కాంట్రాక్టు పనుల్లో ఓవర్ బర్డెన్ తొలగింపు పనులు నిరాటంకంగా జరుగుతున్నాయి. ఇతర సంస్థలలో కూడా సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం అమల్లో ఉండటం, కాంట్రాక్టర్ల నుండి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. సైట్ విజిట్ కోసం వచ్చే అన్ని కాంట్రాక్టర్లకు సింగరేణి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, సైట్ను సందర్శించిన ప్రతి కాంట్రాక్టర్కు సైట్ విజిట్ సర్టిఫికెట్లను సింగరేణి జారీ చేస్తోంది.

-గత మెడికల్ బోర్డుల పై ఏసీబీ విచారణ

సింగరేణిలో డిపెండెంట్, కారుణ్య ఉద్యోగాల నియామకాల కోసం మెడికల్ బోర్డును కొనసాగించడం జరుగుతోంది. అయితే ఈ ఉద్యోగ నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని, పలువురు దళారులుగా మారి అమాయకులైన కార్మికులను మోసం చేస్తూ పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుంటున్నారన్న ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డు ప్రక్షాళనలో భాగంగా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఏసీబీ విచారణలో ఇద్దరు ఉద్యోగుల ను అరెస్టు చేయడం కూడా జరిగింది. వారిపై శాఖాపరమైన చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. ఈ మొత్తం వ్యవహారంపై ఏసీబీ విచారణ కొనసాగుతోంది. మరోవైపు సింగరేణి విజిలెన్స్ విభాగం కూడా ఈ ఆరోపణలపై డిపార్ట్మెంటల్ ఎంక్వైరీని కొనసాగిస్తోంది.

# నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి






-రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు

కామారెడ్డి ,జూన్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డీజీపీ మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నీట్-2026 పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోళ్లు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21న నిర్వహించనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాల్లో 208 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షకు 72,956 మంది విద్యార్థులు హాజరుకానున్నందున అన్ని జిల్లాలు సమగ్ర ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. పరీక్ష నిర్వహణకు అవసర మైన భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, రాష్ట్ర , జిల్లా స్థాయి సమన్వయ కమిటీలు సమర్ధవంతంగా పనిచేయాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై వెంటనే స్పందించి, తప్పుడు ప్రచారాన్ని అరికట్టాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో పరీక్ష నిర్వహణకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని , ప్రశ్నపత్రాల రవాణా, అభ్యర్థుల నమోదు, బయోమెట్రిక్ ధృవీకరణ, తనిఖీలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను సమన్వయంతో నిర్వహి ంచాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 4,488 కొనుగోలు కేంద్రాలను మూసివేసినట్లు పేర్కొన్నారు. 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాల్లో రూ.13,577 కోట్ల కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చెల్లించినట్లు తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు ఒక్కో బస్సు చొప్పున మొత్తం 553 బస్సులను మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిని జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు అందజేయనున్నట్లు , సభకు సంబంధి ంచిన ఏర్పాట్లు, మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు అందజేయాల్సిన యూనిఫాంలు, ఇతర అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అదనపు డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై నిరంతర నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకుంటామని , మహిళా అభ్యర్థుల తనిఖీ కోసం ప్రతి కేంద్రంలో మహిళా కానిస్టేబుళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు

# మలేషియా లో కేటీఆర్

రాజన్న సిరిసిల్ల , తెలంగాణ పత్రిక, జూన్ 06,



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మూడు రోజుల పర్యటన నిమిత్తం మలేషియాకు వెళ్లిన సిరిసిల్ల ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను సింగపూర్‌లో నివసిస్తున్న తెలంగాణ ఎన్నారైలు ప్రత్యేకంగా మలేషియాకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ వాసుల పాత్ర, పెట్టుబడుల అవకాశాలు మరియు తెలంగాణ భవిష్యత్ ప్రగతిపై కేటీఆర్ గారితో చర్చించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఎజూ తెలంగాణ సొసైటీ సభ్యులు, తెలుగు సమాజం ప్రతినిధులు మరియు సింగపూర్‌లోని తెలంగాణ ఎన్నారైలు పాల్గొన్నారు. మొత్తం సుమారు 30 మంది తెలంగాణ ఎన్నారైలు ఈ సమావేశంలో పాల్గొని కేటీఆర్ గారితో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ భేటీ తెలంగాణ పట్ల ఎన్నారైల అనుబంధాన్ని మరోసారి చాటిచెప్పడంతో పాటు, విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన స్ఫూర్తిదాయకమైన కార్యక్రమంగా నిలిచింది. ఈ కార్యక్రమం లో పెద్ది చంద్రశేఖర్ రెడ్డి,రంజిత్ రావు,కోటి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బైరి రవి,భాస్కర్ గుప్తా,నల్ల భాస్కర్,రమణ చెట్ల,విక్రమ్ నల్ల,కృష్ణ చల్లా,విజయ్,జిత్తు,కిరణ్ ప్రసాద్,అనసూరి రవి పాల్గొన్నారు.

# వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతానికి అందరూ సహకరించాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి , జూన్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని 40వ వార్డులో శనివారం వార్డు సభ నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న వార్డు సభలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు వేదికలుగా నిలుస్తాయని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026, సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ప్రతి కుటుంబం చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి మున్సిపాలిటీకి అందించాలని సూచించారు. "జల్ సంచయ్ -- జల్ భాగీధారి" కార్యక్రమం కింద వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా మురుగు కాలువల పూడిక తొలగింపు, నీరు నిల్వ కాకుండా చర్యలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రహదారులు ,వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ,పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంటువ్యాధుల నివారణకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్‌ను పొదుపుగా , సురక్షితంగా వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా పోలీసు అధికారులు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీ వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (ఎల్‌బీ) ఎన్.వై. గిరి, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, తహసీల్దార్ హిమబిందు, పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టు మిత్రులకు రెయిన్‌కోట్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, జూన్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




వర్షాకాలంలో విధులు నిర్వహించే జర్నలిస్టులకు ఉపయోగపడేలా కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెయిన్‌కోట్లను పంపిణీ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు రెయిన్‌కో ట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎండలు, వర్షాలు, ఇతర ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజలకు సమయానుకూలంగా సమా చారాన్ని చేరవేస్తూ జర్నలిస్టులు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో వార్తల సేకరణ కోసం క్షేత్రస్థాయిలో పర్యటించే పత్రికల ప్రతినిధులకు రెయిన్‌కోట్లు ఉపయుక్తంగా ఉంటా యని తెలిపారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యలను ప్రజల దృష్టికి తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొ న్నారు. జిల్లా పరిపాలనకు మీడియా ఎల్లప్పుడూ సహకరిస్తోందని, అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గిరి, డిపిఆర్ఓ తిరుమల, డిపిఓమురళి, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, ప్రింట్ అండ్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సమాచార శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 20న జాతీయ లోక్ అదాలత్ -- సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత

భద్రాద్రి కొత్తగూడెం, లీగల్ న్యూస్ జూన్ 6:
(తెలంగాణ పత్రిక)



ఈ నెల 20వ తేదీన జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జూన్ 20 (శనివారం)న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఆమెతో పాటు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఉత్తమ వేదిక అని పేర్కొన్నారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ (ఎన్ఐ యాక్ట్) కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు, వివాహ సంబంధ వివాదాలు, ఆస్తి పంపకాల తగాదాలు, అద్దె వివాదాలు, ఇతర సివిల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఈ-చలాన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, మనోవర్తి కేసులు, పరస్పర ఘర్షణలకు సంబంధించిన కేసులు తదితర అంశాలను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని వివరించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారమవడంతో పాటు కోర్టుల చుట్టూ సంవత్సరాల తరబడి తిరిగే అవసరం ఉండదన్నారు. ఇందులో గెలుపోటములు ఉండవని, ఇరుపక్షాల అంగీకారంతోనే పరిష్కారం జరుగుతుందని తెలిపారు. లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు తుది తీర్పుగా పరిగణించబడుతుందని, దానిపై అప్పీలు చేసే అవకాశం ఉండదని పేర్కొన్నారు. జిల్లాలోని కక్షిదారులు, ప్రతివాదులు తమ న్యాయవాదుల ద్వారా లేదా నేరుగా సంబంధిత కోర్టులను సంప్రదించి తమ కేసులను జాతీయ లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని సమయం, ధనం, శ్రమను ఆదా చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత కోరారు.

# రైతన్నకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించాలి : చెట్టుపెల్లి నాగేశ్వరరావు

పినపాక నియోజకవర్గం ప్రతినిధి , తెలంగాణ పత్రిక, జూన్ 06.



అఖిల భారత ఐక్య రైతు సంఘం పినపాక మండల నాయకులు చెట్టుపెల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఉచితంగా అందించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం పినపాక మండల నాయకులు చెట్టుపెల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై శనివారం పినపాక మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతులు పంటలు పండిస్తే పంట చేతికొచ్చే వరకు గ్యారెంటీ లేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అతివృష్టి, అనావృష్టి, తెగుళ్ళ బారి నుండి పంటను కాపాడుకొని అధిక, వ్యయప్రయాసాలకు ఓర్చి పంటను పండిస్తే పంట చేతికి వచ్చే సమయానికి సరైన గిట్టుబాటు ధరలు ఉండడం లేదన్నారు. దీనివల్ల రైతాంగం అప్పుల పాలై ఇబ్బందులు పడుతున్నారన్నారు. బడా పారిశ్రామిక వేత్తలకు వేల కోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చే కేంద్ర ప్రభుత్వం రైతాంగం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతాంగ సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలన్నారు. రైతాంగానికి అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పరుగు మందులు ఉచితంగా అందించాలని, నకిలీ విత్తనాలు అరికట్టాలని, వ్యవసాయ పనిముట్ల సబ్సిడీపై అందించాలని, స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతాంగని గిట్టుబాటు ధరలు కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బట్ట. అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

-ఎంసిపిఐయుడిమాండ్

-ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి జబ్బర్



కామారెడ్డి ,జూన్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని తడిసిన ధాన్యాన్ని కామారెడ్డి ఎం సిపిఐయు పార్టీ బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడుతూ. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం జాప్యం చేస్తుందని వర్షాకాలం సమీపిస్తున్న ఇంకా 30% దాన్యం కళ్ళల్లోనే మగ్గుతుందని ఇప్పటికే వర్షానికి దాన్యం మొలికెత్తిందని మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే భేష్కర్తగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు అలాగే దాన్యంలో తరుగు పేరుతో ఒకటి పాయింట్ ఐదు శాతం ఉండగా దాన్ని మూడు నుంచి ఐదు కిలోలకు తూకం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మిల్లర్లు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం మామూలుగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెల్డింగ్ కేంద్రాల వద్ద తనిఖీలు చేపట్టకపోవడం మూలంగా లక్షలాది రూపాయలు విలువైన ధాన్యాన్ని రైతులు కోల్పోతున్నారని అన్నారు ఎప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు మెల్లలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు మిల్లర్ల అరాచకాలకు అడ్డు లేకుండా పోయిందన్నారు కోత పెట్టిన ధాన్యాన్ని తీసుకు రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రఘుపతి రాజు శ్రీనివాస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల్లో డ్రైనేజీ మరమ్మత్తుల పనులు

ముధోల్:06జూన్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని ఆరవ వార్డులో ఉపసర్పంచ్ కోరి లావణ్య -సాయినాథ్ ఆధ్వర్యంలో శనివారం డ్రైనేజీ మరమ్మత్తు పనులను చేపట్టారు. గత కొన్ని రోజుల నుండి కాలనీలో డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో రోడ్డుపై మురికి నీరు చేరుతుందని కాలనీవాసులు ఉపసర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆమె సరైన డ్రైనేజీ లేకపోవడంతో రానున్న వర్షాకాలంలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పనులను యుద్ధ ప్రాతిపాదికగా చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

# నకిలీ లేబర్ కార్డులు లేకుండా చర్యలు చేపట్టా

-కార్మిక నాయకుల డిమాండ్



కామారెడ్డి ,జూన్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంగం ప్రతినిధులుఆధ్వర్యంలో నూతనంగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి విచ్చేసిన బాధ్యతలు చేపట్టిన జిల్లా సహాయ కార్మిక అధికారి రాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా సహాయ కార్మిక అధికారి రాజుతో మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం నిరంతరం పాటు పడతామన్నారు కార్మికుల సమస్యలను తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని రాజు సూచించినట్లు వారు తెలిపారు కామారెడ్డి సలహాలో బాన్సువాడ అసిస్టెంట్ లేబర్ కార్యాలయంలో అమలు చేయాలని వారిని కోరారు లేబర్ కార్డులు కాకుండా సాధ్యమైనంత వరకు చెప్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన నిర్మాణ రంగా కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ మేస్త్రి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి ఒకరి మృతి

ముధోల్:06జూన్(తెలంగాణ పత్రిక)




చెరువులో పడి ఒకరు మృతి చెందిన సంఘటన ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై బిట్ల వివరాల ప్రకారం ఎడ్ బిడ్ గ్రామానికి చెందిన విట్టల్ రెడ్డి (59) అనే వ్యక్తి గత నాలుగు సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతుండేవాడు. శనివారం ఉదయం బయటికి వెళ్లి వస్తానని చెప్పి అనారోగ్య సమస్యలతో, జీవితంపై విరక్తి చెంది మద్యం మత్తులో చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై వివరించారు. భార్య పుష్పాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## ముదిరాజ్ ప్రతిభా పురస్కారాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్

కామారెడ్డి, జూన్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి విద్యానగర్ కాలనీలోని సీనియర్ సిటిజన్ హాల్‌లో, "ముదిరాజ్ ప్రతిభా పురస్కారాలు-2026" వేడుకను ఇంత ఘనంగా నిర్వహించుకోవడం మన అందరికీ ఎంతో గర్వకారణం. ముందుగా, ఇటీవల విడుదలైన 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి, ఉత్తమ ఫలితాలు సాధించిన మన ముదిరాజ్ ముద్దు బిడ్డలందరికీ నా తరపున, మన సమాజం తరపున హృదయపూర్వక అభినందనలు! ముఖ్య అతిథులకు వందనాలు అలాగే ఈ అద్భుతమైన కార్యక్రమానికి ఆహ్వానం పలికి, మన పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ (కామారెడ్డి జిల్లా) శ్రీ పున్న రాజేశ్వర్ ముదిరాజ్ కి కమిటీ సభ్యులందరికీ నా కృతజ్ఞతలు. ప్రియమైన విద్యార్థులారా! మీ కష్టానికి, క్రమశిక్షణకు దక్కిన ప్రతిఫలమే ఈరోజు మీరు అందుకోబోయే ఈ ప్రతిభా పురస్కారం. విద్యా రంగంలో మీరు సాధించిన ఈ విజయం కేవలం ఆరంభం మాత్రమే. రాబోయే రోజుల్లో మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, మన ముదిరాజ్ సమాజానికి మరియు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను. చదువే మనకు నిజమైన ఆస్తి. ఆ చదువుతోనే మన సమాజం మరింత ముందుకు వెళ్తుంది. ఈ కార్యక్రమం కేవలం అవార్డులు ఇవ్వడానికే కాదు, చదువుకుంటున్న మిగతా విద్యార్థులలో కూడా ఒక కొత్త స్ఫూర్తిని, పట్టుదలను నింపడానికి ఎంతగానో తోడ్పడుతుంది. మరొక్కసారి విజయం సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలుపుతూ, ఈ కార్యక్రమంలో కాళ్ళ గంగరాజు,కౌన్సిలర్లు కాళ్ళ గణేష్, బాను, అరవింద్, నందరమేష్, బిక్షపతి, నీలా నాగరాజు,లింబాద్రి, పరమేశ్వర్ బర్ల స్వామి, బట్టు నర్సింలు విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి ఎబివిపి డిమాండ్

ఇల్లంతకుంట, జూన్ 6 తెలంగాణ పత్రిక



రాష్ట్రంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద వంశీకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ గుర్తింపు లేకుండానే ఎల్కేజీ నుంచి పదో తరగతి వరకు విద్యార్థులను మోసం చేస్తూ తరగతులు నిర్వహిస్తున్నాయని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు లేని పాఠశాలలను నడపడం చట్టవిరుద్ధమని, ఇలాంటి పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్తులో టీసీ, బోనాఫైడ్ సర్టిఫికెట్లు, పదో తరగతి మార్కుల పత్రాలు లభించవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు అమాయకంగా అధిక ఫీజులు చెల్లిస్తున్నారని, ఇది తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి గుర్తింపు లేని పాఠశాలలను మూసివేయడంతో పాటు ఆ విద్యార్థులను గుర్తింపు ఉన్న పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అలాగే తల్లిదండ్రుల నుంచి అక్రమంగా వసూలు చేసిన ఫీజును తిరిగి ఇప్పించాలని, అధికారుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వం స్పందించకుంటే ఎబివిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## సి కృష్ణ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బేరి రామచందర్ యాదవ్

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూన్ 06.



మాజీ మంత్రివర్యులు సి కృష్ణ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీ భేరి రామచంద్ర యాదవ్ కృష్ణ యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలు మునుముందు మరెన్నో జరుపుకోవాలని కృష్ణ యాదవ్ రాజకీయపరంగా బీసీ లకు ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు భేరి రామచంద్ర యాదవ్ భేరి తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఆర్కే సాయన్న ముదిరాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ముఖ్య సలహాదారు శ్రీ పట్లూరి కృష్ణమోహన్ మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ కొంటు ముకుందం తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక యువజన అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం యువజన అధ్యక్షులు శ్రీ కొంటు సుమన్ యువజన నాయకులు సిద్ధార్థ ముదిరాజు మరియు శీను పటేల్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఆర్గనైజింగ్ సెక్రటరీ హరికృష్ణ చారి మిత్రులు శ్రేయోభిలాషులు శ్రీ కృష్ణ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

## గ్రామసభ తో ప్రజా సమస్యలకు అధికారులు పరిష్కారం చూపాలి - ఎమ్మెల్యే జారె

దమ్మపేట, జూన్ 06, తెలంగాణ పత్రిక





దమ్మపేట మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సర్పంచ్ పగడాల రమాదేవి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించబడింది. కార్యదర్శి బండి అనంత్ కుమార్ ప్రభుత్వం నిర్దేశించిన త్రాగునీటి సరఫరా, వర్షాకాల సన్నద్ధత, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ మొక్కల పెంపకం, వన సంరక్షణ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, వరదలు మరియు విపత్తుల నిర్వహణ 7 అంశాలతో కూడిన సమగ్ర వివరాలు చదివి ప్రజలకు వినిపించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పరిష్కరిస్తున్న సమస్యలకు ప్రజల సహకారం కావాలి అన్నారు. ఒక్క పంచాయతీ సిబ్బందితో గ్రామ పారిశుధ్యం చేయలేము అని ప్రతీ ఒక్కరూ బాధ్యతతో సిబ్బందికి సహకరిస్తే శాశ్వత పరిష్కారం ఏర్పడుతుంది అన్నారు. మీ పరిసరాల్లో ఏదైనా ప్రభుత్వం తరపున పని జరుగుతున్నపుడు డ్రైనేజ్, మంచినీటి పైపులైను, కరెంట్ స్థంబాలు తదితర వాటికి ఇబ్బంది కలగకుండా పని జరగకముందే జాగ్రత్త పడితే ప్రజా ధనం, సమయం వృధా కాకుండా పోతుంది అన్నారు. గ్రామాల్లో తూరలు, కల్వర్టు లేకుండా సిమెంట్ రోడ్లు పోయడం తో ప్రస్తుతం గ్రామంలో సుమారు 100 చోట్ల పగలగొట్టి తూరలు వేసే పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా విడతల వారీగా నిర్వహిస్తున్న ఈ గ్రామసభలు ప్రజా పాలనకు అద్దం పడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన ఏడు ముఖ్య అంశాలపై గ్రామస్తులతో ప్రత్యక్షంగా చర్చించి వారి సమస్యలు సూచనలు అవసరాలను తెలుసుకున్నారు. గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిష్కారం కావలసిన ప్రధాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు, పరిపాలనా అనుమతులు సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి గ్రామసభను ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. గ్రామసభ కేవలం సమావేశాలు కాకుండా గ్రామాల భవిష్యత్ అభివృద్ధికి మార్గదర్శక వేదికలుగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఎం.ఈ.ఓ జగపతి, ఎలక్ట్రికల్ ఏ.ఈ రవికిరణ్, ఇరిగేషన్ ఏ.ఈ కృష్ణ , ఆర్.డబ్ల్యు.ఎస్ ఏ.ఈ సురేంద్ర, అగ్రికల్చర్ ఏ.ఓ చంద్రశేఖర్రెడ్డి, పంచాయతీరాజ్ ఏ.ఈ జుంకీలాల్, జి.పి.ఓ పాపయ్య, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల రాంబాబు, పసుమర్తి కుసుమాంబ రామభద్రం, పూనెం పోలమ్మ షేక్ గోరె, గ్రామస్తులు పానుగంటి సుబ్బారావు, గడ్డిపాటి సత్యం, అప్పారావు, చిన్నశెట్టి చిట్టిబాబు, దాసరోజు రామబ్రహ్మం, పాకనాటి శ్రీను, కొండపర్వ వినోద్ కుమార్, గట్ల నాగరాజు, సత్యనారాయణ, యువత గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతినిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట జూన్ 6



అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మల్కారం గ్రామంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించి గ్రామంలోని పలువురు లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గృహనిర్మాణ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో అశ్వారావుపేట నియోజకవర్గానికి మొదటి విడతలో 4,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించగా రెండో విడతలో మరో 2,500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు త్వరలోనే అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి వారికి ఈ ఇండ్లను అందజేయడం జరుగుతుందని వెల్లడించారు తన పదవీకాలం ముగిసేలోపు అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబం ఒక్కటీ ఉండకూడదన్న సంకల్పంతో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తామని ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత మెరుగైన విద్య సద్వినియోగం చేసుకోవాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 06, తెలంగాణ పత్రిక



ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులను తల్లిదండ్రులు కళాశాలలో చేర్పించాలని, ప్రభుత్వం ఉచిత మెరుగైన విద్యను అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి గారు తెలిపారు జూన్ శుక్రవారం రోజున ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి మాట్లాడుతూ కళాశాలలో విశాలమైన తరగతి గదులున్నాయనీ, ఆర్.ఒ మినరల్ వాటర్ సౌకర్యం కలదనీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన చేస్తున్నారనీ, ఉచిత పుస్తకాలు పంపిణీతో డిజిటల్ బోర్డులద్వారా సి.సి పర్యవేక్షణలో, ఆధునాతన సైన్స్ పరికరాలతో మెరుగైన విద్య అందిస్తున్నామనీ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధవహిస్తామనీ, ఎస్సీ,ఎస్టీ, బి.సి, ఈ.బి.సి,మైనారిటీ స్కాలర్షిప్ సౌకర్యం కలదనీ, విశాలమైన క్రీడా ప్రాంగణం కలదనీ, జాతీయ స్థాయిలో ప్రముఖ కోచింగ్ సంస్థలైన ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా జె.ఇ.ఇ మొదలగు పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు నిర్వహించబడుతున్నాయనీ, హాజరుకై ముఖ గుర్తింపు ఎఫ్.ఆర్.ఎస్ ఉంటుందనీ ఎన్.ఎస్.ఎస్ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు యోగా, మెడిటేషన్, టెలీమానస్, ఆంటీ డ్రగ్, ఒత్తిడి తగ్గించడానికి కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయనీ, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించబడుతాయనీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన వారికి బిటెక్, ఫార్మసీలలో ఉచిత విద్య అందించబడుతుందనీ కళాశాలలో విద్యార్థులు చేరాలని సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు. గతవారం నుండి అధ్యాపకులు కరపత్రాలు పంచుతూ కళాశాలలో చేరాలని ఇంటింటి ప్రచారం చేస్తున్నారన్నారు. శనివారం రోజున వెంకటాపురం, సింగారం, దుమాల, బొప్పాపురం, సముద్రలింగాపురం గ్రామాల్లో ప్రచారం చేశారని తెలిపారు. అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి పర్శరాములు, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత ,నీరటి విష్ణు ప్రసాద్, జ్యాతోతు శ్రీనివాస్, గజ్జెల గంగాధర్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ , బోధనేతర సిబ్బంది కనిమేని దేవేందర్, షాహినా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట నియోజకవర్గంలో బూత్ స్థాయి శిక్షణా తరగతులను విజయవంతంగా నిర్వహించిన ఎమ్మెల్యే జారె





తెలంగాణ పత్రిక దమ్మపేట జూన్ 6

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సారథ్యంలో దమ్మపేట మండలం పట్వారిగూడెంలోని చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్‌లో అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ ఎస్), బూత్ లెవెల్ ఆఫీసర్లకు (బి ఎల్ ఓ ఎస్) ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షు లు చీకటి కార్తీక్ అశ్వారావుపేట ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్ల ఇంచార్జ్ రాణా ప్రతాప్ రాథోడ్ ఆదివాసీ స్టేట్ కోఆర్డినేటర్ భూక్య టోక్యో నాయక్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గద్దల రమేష్ కళాబృందం జిల్లా అధ్యక్షులు కిన్నెర లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు ఎన్నికల నిర్వహణ ఓటరు జాబితాల పరిశీలన ఓటర్లకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై బూత్ స్థాయి ఏజెంట్లకు సమగ్రంగా అవగాహన కల్పించారు ప్రతి బూత్‌లో సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల నిబంధనలు బూత్ నిర్వహణ, ఓటరు నమోదు ప్రక్రియ క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు

# కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేసిన

-మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) జూన్ 6



తమ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాదేశాం ఫంక్షన్ హాల్ లో వివిధ గ్రామాలకు చెందిన షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు అనంతరం మాట్లాడుతూ, ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ అ పథకాలు పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వము దే అన్నారు పదేళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇల్లు మంజూరు చేసిందని, 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలన చేసింది ఏమీ లేదని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఇందిరమ్మ ఇల్లు మొదటి విడత, గృహప్రవేశాలు జరిగాయని రెండో విడత ఇల్లు లేని లబ్ధిదారులకు మంజూరు చేస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పథకం మన కాంగ్రెస్ ప్రభుత్వం మన రాష్ట్రంలో ప్రారంభించామని తెలిపారు అనంతరం కొర్విపల్లి తండా, టీ మాందాపూర్ ప్యాటగడ్డ తండాలో తన సొంత నిధులతో బోరు మోటార్లను ప్రారంభించారు. నీళ్ల సమస్య ఉందని తెలపగానే తన సొంత నిధులతో బోరుమోటర్లు బిగించినందుకు ఎమ్మెల్యే రోహిత్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ మాలతీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్, హేమ భానుచందర్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవుల గోపాల్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు హలావత్ మోహన్ నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాజిరెడ్డి పోతరాజు రమణ,సాన సత్యనారాయణ మేడి గణేష్ శ్రీనివాస్ రెడ్డి, యాదవరావు, పుల్లారావు, ఖాజాపూర్ సర్పంచ్ బాలస్వామి ఉప సర్పంచ్ పెద్ద అక్బర్ తిగుళ్ల బిక్షపతి (గుడ్డు)మైనార్టీ సెల్ అధ్యక్షుడు అక్బర్. బందెల సాయిలు, వడ్ల శ్రీనివాస్ మూడవ అశోక్ నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గం నుండి రైతు మహోత్సవం కు భారీగా తరలి వెళ్లిన రైతులు

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 6:(తెలంగాణ పత్రిక):-




రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం కోహెడ గ్రామంలో జరగనున్న రైతు మహోత్సవం కార్యక్రమానికి మిర్యాలగూడ నుంచి భారీగా రైతులు తరలి వెళ్లారు నియోజకవర్గంలోని ప్రతి క్లస్టర్ నుంచి బస్సులలో రైతులు వెళ్లారు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మిర్యాలగూడ దామరచర్ల మండలం నుండి 8 బస్సులు వెళ్లాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోహెడ లో జరిగే రైతు మహోత్సవం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు నూతన సాంకేతిక పరిజ్ఞానం ప్రభుత్వ పథకాలపై సమగ్ర అవగాహన కల్పిస్తారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి క్లస్టర్ నుండి ఎంపిక చేసిన రైతులను బాధ్యతాయుతంగా బస్సుల్లో తరలించామని ఈ కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇంటికి ప్రతిష్టాత్మక కార్యాక్రమానికి తరలించేందుకు ప్రత్యేక రవాణా సౌకర్యం కల్పించి స్వయంగా జెండా ఊపి పంపించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు డిసిసి కార్యదర్శి బాలకృష్ణ, కిషన్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎం రుషేంద్ర మని, రైతులు ఎఈఓ లు పార్వతి, ఆఫ్రిన్, రమేష్, నరేష్, గోపి, ఉన్నారు.

# ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా భరోసా కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు

జగిత్యాల జూన్ 06 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి






భరోసా కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు పోలాస గ్రామం మరియు జగిత్యాల పట్టణ బస్‌స్టాండ్ ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిఒచారు. ఈ సందర్భంగా భరోసా కేంద్రం అందిస్తున్న సేవలు, పోక్సో చట్టం, అత్యాచార నిరోధక చట్టాలు, సైబర్ స్టాకింగ్, సైబర్ నేరాలు, బాల్య వివాహాల నిషేధ చట్టం, మహిళలు మరియు చిన్నారుల రక్షణకు సంబంధించిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే 100, 1098, 1930, 181 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం, లింగ సమానత్వం, లింగ సున్నితత్వం, పోక్సో చట్టం కింద నేరాలకు విధించే శిక్షల గురించి వివరించారు.ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాల లోచదివించాలి

-దోమకొండతాసిల్దార్

కామారెడ్డి, జూన్ 6, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో, గ్రామసభ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక భాగంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం చింతామణి పల్లి గ్రామంలో శనివారం గ్రామ సభ నిర్వహించడం జరిగింది .ఈ గ్రామం లో సభకు స్పెషల్ ఆఫీసర్గా ఎమ్మార్వోఇతర అధికారులు హాజరయ్యారు విద్య మీద చర్చించడం జరిగింది మన పిల్లలు మన బడి పై ప్రీప్రిమరి తరగతి సాక్షైనది మన పిల్లలను ఇక్కడే చదివిధమని ప్రతిజ్ఞ చేశారు మరియు సభలో జల సంరక్షణ మన రక్షణ అంశంపై అవగాహన కల్పించడంతోపాటు ప్లాంటేషన్ పంట మార్పిడి విద్యు త్ సరఫరా ట్రాన్స్ఫార్మర్ల మరమ్మత్తు గ్రామంలోని బావులు పూడిక తొలగింపు బావలకు వెళ్ళుదారులు అభివృద్ధి వంటి అంశాలపై చర్చించి తగిన సూచనలు చేశారు మరియు ప్లాస్టిక్ నిర్మూలించడం అలాగే పోలీస్ శాఖ అధికారులు రోడ్లు భద్రత డ్రగ్స్ నిర్మూలన యువతలో అవగాహన పెంపు గురించి గ్రామ సభలకు గ్రామ ప్రజలకు వివరించారు గ్రామసభకు గ్రామ సర్పంచ్ శ్రీ బక్కారం సిద్ధరాములు మరియు ఉపసర్పంచ్ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి పద్మ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు గ్రామ అభివృద్ధి మరియు ప్రజా భాగస్వామ్యం మరియు సమస్యల పరిష్కారమే మా గ్రామ సభ ముఖ్య ఉద్దేశంగా కొనసాగింది.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 06, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా పోలీసులు శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీల్లో 84 మంది మందుబాబులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ప్రజలకు అసౌకర్యం కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలగడంతో పాటు ఇతర నేరాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉందని ఎస్పీ హెచ్చరించారు. ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ఇలాంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని, ముఖ్యంగా రాత్రి వేళల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ మరింత సమర్థవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ప్రజలు చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# కేటీఆర్ వి డైవర్షన్ పాలిటిక్స్

-కేటీఆర్ కు దమ్ముంటే విచారణ చేయించమను..

-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల జూన్ 06 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వి డైవర్షన్ పాలిటిక్స్ అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో రూ. 1600 కోట్ల అవినీతి జరిగిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాసే బదులు ప్రత్యక్షంగా పరోక్షంగా బీఆర్ఎస్ కు సహకరిస్తున్న బిజెపి ప్రభుత్వంతో విచారణ చేయించమని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రోజురోజుకి ప్రజల్లో విశ్వాసం కోల్పోతుందని మంత్రి అన్నారు. పార్టీని కాపాడుకోవడానికి కేటీఆర్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఫామోజుకు పరిమితం కావడం, ఇంట్లో కుటుంబ గొడవల నేపథ్యంలో ఏం చేయాలో తెలియని కేటీఆర్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మంత్రి తెలిపారు.

# పొలం లోనే వరి కొయ్యలు కాల్చిన రైతుకు 5000 రూపాయల జరిమానా

జగిత్యాల జూన్ 06 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లా కథలపూర్ మండలం రాజారాంతండా గ్రామంలో తన పొలం లోని వరి కొయ్యలు కాల్చిన రైతుకు గ్రామ కార్యదర్శి రూ. 5000 జరిమానా విధించారు.

# మహిళల భద్రత సమాజ ప్రగతికి బలమైన పునాది

కామారెడ్డి , జూన్ 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 99 రోజుల అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా కామారెడ్డిజిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బృందం నేడు కామారెడ్డి పట్టణంలోని లేబర్ అడ్డాలో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది కార్మికులు పాల్గొని మహిళల భద్రత, బాలల సంక్షేమం సామాజిక బాధ్యతలపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా ఏహెచ్‌టీయూ అధికారులు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాల దుష్పరిణామాలు, బాలల భద్రత, లింగ వివక్ష, లింగ పక్షపాతం, మహిళలపై హింస, సైబర్ నేరాలు, సైబర్ వేధింపులు, షీ టీమ్స్ సేవలు మరియు రోడ్డు భద్రత అంశాలపై సమగ్రంగా వివరించారు. సమాజంలో ఎక్కడైనా మహిళలు, బాలలు లేదా సాధారణ ప్రజలకు సంబంధించిన సమస్యలు, వేధింపులు లేదా నేరాలు గుర్తించిన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 112, 1930 (సైబర్ హెల్ప్‌లైన్), 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) నంబర్లకు కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహిళలు, బాలలు , బలహీన వర్గాల భద్రత కోసం పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని, ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ సిబ్బంది, కళాబృందం సభ్యులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే లేబర్ అడ్డా అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్, డైలీ లేబర్ కార్మికులు ,స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జూన్ 8న సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు



జూన్ 6 ఖమ్మం తెలంగాణ పత్రిక

జూన్ 8న సోమవారం నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు సోమవారం నిర్వహించు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొననున్నందున జూన్ 8న నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## స్వాన్ ఇండియా జిల్లా అధ్యక్షులుగా ఎడబోయిన రత్నాకర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 6






రాజన్న సిరిసిల్ల స్వాన్ ఇండియా జిల్లా కమిటీ ని తెలంగాణ రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండలంలోని నర్మల గ్రామానికి చెందిన ఏడబోయిన రత్నాకర్ జిల్లాలో సోషల్ వర్క్ అభివృద్ధి కొరకు చేస్తున్న కృషిని చూసి జిల్లా అధ్యక్షులుగా స్వాన్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పిబీ సత్యం నియమించి నియామక పత్రం అందించారు ఈసందర్భంగా ఏడబోయిన రత్నాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్న స్వాన్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పీబీ. సత్యంకి రాష్ట్ర కమిటీ కి ప్రత్యేక కృతజ్ఞతలు...! జిల్లాలో సోషల్ వర్కర్ల అభివృద్ధి కొరకు సోషల్ వర్కర్ల రా సమస్యల పరిష్కారానికి ముందుండి అహర్నిశల్ ఉద్యమిస్తామని అన్నారు..! ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామంలో వడదెబ్బతో మహిళా మృతి

వీణవంక ప్రతినిధి, జూన్ 6( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో కొమురె వనజ ( 45) వ్యవసాయ కూలి పనులు ముగించుకొని ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకున్న సమయంలో ఎండ తీవ్రతతో వడదెబ్బ తగిలి సొమ్మచిల్లీ పడిపోవడం తో వెంటనే ఆమె భర్త హుటాహుటిన ఆసుపత్రికి తరలించే మార్గమధ్యంలో మృతి చెందినట్లు భర్త రాజయ్య తెలిపారు. పోతిరెడ్డిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి..

## డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 6

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో శనివారం రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేస్తూ, ప్రస్తుతం మన భూమిపై నివసిస్తున్న వివిధ జీవరాసులు అంతరించిపోవడం, వాతావరణంలోనీ పెను మార్పులు సంభవించడం కాలుష్యం విపరీతంగా పెరిగిపోవడం వల్ల జీవరాశులపై ప్రభావము పడి బయోడైవర్సిటీ దెబ్బతింటుందని తెలియజేశారు. కావున భూమండలంపై ఉన్న జీవకోటిని రక్షించడం ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా తీసుకొని, మొక్కలు నాటి, సస్యశ్యామలం చేయాలని తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను కళాశాల ప్రాంగణంలో ఉపయోగించకూడదని తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని బోటనీ,ఎకో క్లబ్ కన్వీనర్ సూచరణ్ ఎన్ఎస్ఎస్ పి.ఓ. పాక ధర్మపురి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.ప్రభాకర్ అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోళ్ల పందాల నిర్వహణ దారులను అరెస్టు చేసిన పోలీసులు

రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 06 తెలంగాణ పత్రిక.





శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బురుజు గడ్డ తండ గ్రామ పరిధిలో మామిడి తోటలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా బెట్టింగ్ పెట్టి కోళ్ల పందాలు ఆడుకుంటూ పడ్డారు. 8 మంది కోళ్ల పందాలు ఆడుతున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న తొమ్మిది వేల తొమ్మిది వందల రూపాయలను 11 పందెపు కోళ్లు 8 సెల్ ఫోన్లు ఒక కారు మూడు బైకులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# 20 ఏళ్ల నాటి మురుగు కాలువతో నరకయాతన

-జగిత్యాల 8వ వార్డు గోత్రాల కాలనీ వాసుల ఆవేదన

జగిత్యాల, జూన్ 6, (తెలంగాణ పత్రిక ):






జగిత్యాల పట్టణంలోని 8వ వార్డు గోత్రాల కాలనీ ప్రజలు మురుగు కాలువల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలోని ప్రధాన మురుగు కాలువ నుంచి భరించలేని దుర్గంధం వెదజల్లుతుండటంతో స్థానికులు నరకయాతన అనుభవిస్తున్నారు. సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, కాలనీలోని ప్రధాన మురుగు కాలువ దాదాపు 20 సంవత్సరాల క్రితం నిర్మించబడింది. అప్పటి అవసరాలకు అనుగుణంగా నిర్మించిన ఈ కాలువ ప్రస్తుతం పెరిగిన జనాభా, విస్తరించిన కాలనీల అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదని వారు చెబుతున్నారు. ప్రస్తుతం పైన వార్డుల నుంచి వచ్చే మురుగు నీరు 8వ వార్డు గుండా ప్రవహిస్తుండటంతో కాలువపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. కాలువ సామర్థ్యం తక్కువగా ఉండటంతో మురుగు నీరు సాఫీగా వెళ్లక తరచూ పైకి పొంగిపొర్లి కాలనీ రోడ్లపైకి వస్తోంది. అదే కాకుండా కొన్ని ప్రాంతాల్లో కల్వర్టుల నిర్మాణం పూర్తికాకపోవడం సమస్యను మరింత జటిలం చేస్తోంది. మురుగు నీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో కాలువల్లోని నీరు బయటకు వచ్చి రోడ్లపై, ఇళ్ల సమీపంలో నిల్వ ఉంటోంది. దీంతో కాలనీ మొత్తం దుర్వాసనతో నిండిపోతోంది. ముక్కు మూసుకుని ఇళ్లలోకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని స్థానికులు వాపోతున్నారు. కాలువల్లో పేరుకుపోయిన పూడిక, చెత్త కారణంగా మురుగు నీరు నిల్వ ఉండి దోమలు, ఈగలు, క్రిమికీటకాలు విపరీతంగా పెరుగుతున్నాయని కాలనీవాసులు చెబుతున్నారు. ఫలితంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జ్వరాలు, వైరల్ వ్యాధులు, చర్మ సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. కాలనీలోని మురుగు కాలువలను శుభ్రం చేయాలని, పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, పూడికతీత పనులు చేపట్టాలని ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నెలల తరబడి కాలువలను శుభ్రం చేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని వారు తెలిపారు. ప్రస్తుతం ఎండాకాలంలోనే ఈ పరిస్థితి ఉంటే రానున్న వర్షాకాలంలో మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని కాలనీవాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలు కురిస్తే కాలువ పూర్తిగా పొంగిపొర్లి మురుగు నీరు ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉందని, కాలనీ మొత్తం జలమయం కావచ్చని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి 20 ఏళ్ల నాటి ప్రధాన మురుగు కాలువను విస్తరించాలని, అవసరమైన చోట కొత్త కల్వర్టులను నిర్మించాలని, కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి పూర్తిస్థాయిలో శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని గోత్రాల కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి






-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
-అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 06, తెలంగాణ పత్రిక

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. వరి కొనుగోలు ప్రక్రియ, జూన్, 9న జరిగే మండల మహిళా సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పూర్తి చేసి.. కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ నెల 9వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మండల మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ప్రతి జిల్లాకు కేటాయించిన బస్సులను హైదరాబాద్ కు తరలించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అన్ని బస్సులు ఆయా మండలాల నుంచి మహిళా సంఘాల సభ్యులను తీసుకొని సాయంత్రం 4.00 గంటల లోపల హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ కి చేరుకునే విధంగా చూడాలని ఆదేశించారు. మహిళలకు మార్గమధ్యలో భోజనాలు, తాగు నీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం రైస్ మిల్లులు, గోదాములు, అపరల్ పార్క్ కు తరలించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంతో రైతులు అప్రమత్తంగా ఉండాలి



ఓదెల జూన్ 06 తెలంగాణ పత్రిక



మండలం లో నీ కోలనూర్, బాయమ్మపల్లి, పోత్కపల్లి, కనగర్తి గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభల ముఖ్య ఉద్దేశం ఎల్ నీ నో ప్రభావం వలన వర్షాలు, పంటల సాగు, కేతి బచావో అభియాన్ కేంద్ర ప్రభుత్వ క్యాంపెయిన్, రానున్న వర్షాకాలం లో అంటురోగాలు వ్యాధుల నివారణ అప్రమత్తత, తడి చెత్త, పొడి చెత్త సేకరణ , సర్ ఓట్ నమోదు లాంటి వివిధ అంశాల పై మండల అధికార యంత్రాంగం ఆధ్వర్యం లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ, ప్రస్తుతం దేశం లో ఎల్ నినో ప్రభావం వలన మండలం లో అసమానత వర్షాలు మరియు సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి రైతు సోదరులు సంప్రదాయ వరి పంట కంటే ఆరు తడి పంటలు, తక్కువ నీటి వినియోగం పంటలు సాగు చేసుకోవాలి అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వరి పంట సాగు చేసే రైతులు తక్కువ పంట కాలం (120-125 రోజులు) వ్యవధి ఉన్న వరి పంట రకాలను ఎంపిక చేసుకోవాలి అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం " కేతి బచావో - సేవ్ ఫార్మ్" అనే నినాదం క్యాంపెయిన్ నిర్వహిస్తుంది అని తెలిపారు. ఇందులో, రైతులు పంట వ్యర్థాలను కలచకుండా, భూమిలో దున్నడం, రసాయనిక ఎరువులు తక్కువ వాడటం , గడ్డి పురుగు మందులు మోతాదు లో వాడటం ద్వారా సేంద్రీయ వ్యవసాయం చేయాలి అని కోరారు. అదేవిధంగా రైతులు ఈ వానాకాలం లో సరైన వర్షపాతం (50-60ఎం ఎం నమోదు అయిన తరువాత విత్తనాలు విత్తుకోవాలి కోరారు. ఈ సందర్భంగా, తహశీల్దార్ ది రాజ్ కుమార్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ద్వారా ఖచ్చితమైన ఓటర్లు నమోదు చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా ఇతర దేశాల నుండి వచ్చిన వారికి ఓటు హక్కు తీసివేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రతి ఒక్కరు గ్రామ బి ఎల్ ఓ దగ్గర నమోదు చేసుకోవాలన్నారు. ఎంపీడీవో అనిల్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం ఉండాలి అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరు వేరు గా సేకరించి డంపింగ్ యార్డ్ కి పంపించాలి అన్నారు. మండల యంత్రాంగం " ఎల్ నినో" పట్ల అప్రమత్తం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ దిరాజ్ కుమార్ ఎంపీడీవో అనిల్ రెడ్డి వ్యవసాయ అధికారి భాస్కర్ కొలనూరు సర్పంచ్ పల్లె కనకయ్య బాయమ్మపల్లి సర్పంచ్ పదాల భాగ్యలక్ష్మి రాజు పటేల్ పోత్కపల్లి సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య కనగర్తి సుప్పరి సంధ్య కుమార్ ముదిరాజ్ ఉప సర్పంచ్ రెడ్డి రజనీకాంత్ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాలక వర్గ సభ్యులు, గ్రామాల ప్రజలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143